

# వరంగల్ వార్త


వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 27, మార్చి 2024 16 పేజీలు


## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి



*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:* ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ

2లో...



### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 37

సహర్

ఉ॥ 04 : 58



# 'హస్తం' ఎవరికో..?

- తెరపైకి రోజుకో పేరు..
- నేటికి అభ్యర్థి వేటలో కాంగ్రెస్
- వరంగల్ పార్లమెంట్ స్థానంపై టెన్షన్

2 లో..

- అధికార పార్టీలో పెరిగిన ఆశావహులు
- 'హస్తిన'లోనే తుది నిర్ణయం
- సమఉజ్జీల కోసం వేట..
- ఇప్పటికే ప్రకటించిన బీఆర్ఎస్, బీజేపీ

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :* అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అండగా నిలిచిన పోరాటాల పురిటిగడ్డ వరంగల్ ఎంపీ స్థానం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఎస్సీ రిజర్వ్‌డ్ అయిన ఈ స్థానం కోసం పలువురు కీలకనేతలు పోటీపడుతున్నారు. దీంతో అభ్యర్థుల ఎంపికలో అధిష్ఠానం ఆచీతూచి అడుగులు వేస్తుంది. ఇప్పటికే వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను ప్రకటించాయి. కానీ, కాంగ్రెస్ అభ్యర్థి ప్రకటనపై అధిష్ఠానం మల్లగుల్లాలు పడుతోంది. అభ్యర్థి ఎంపికలో తర్జనభర్జన పడుతున్నట్లు పరిస్థితులు చెబుతున్నాయి.

**అరడజన్‌కు పైగా..**

అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ మైలేజ్ బాగా పెరిగిపోగా..నేతలంతా హస్తం పార్టీ నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.ఈ క్రమంలో వరంగల్ కాంగ్రెస్ ఎంపీ టికెట్ కోసం 64 మంది దరఖాస్తు చేసుకోగా అభ్యర్థి ఎంపిక పక్రియ చాలా తీవ్రతరమవుతోంది. ఇందులో అరడజన్ మందికి పైగా ఆసక్తి చూపుతున్నారు. వరంగల్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్, గతంలో పోటీ చేసి ఓటమి చెందిన దొమ్మాటి సాంబయ్యతో పాటు సింగపురం ఇందిర, పెరుమాండ్ల రామకృష్ణ, హరికోట్ల రవి, డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్, పుల్ల పద్మావతి టికెట్ రేసులో ఉన్నారు. దీంతో

## గోవింద నామస్మరణతో మార్మోగిన కొడవటంచ



- లక్ష్మీనరసింహస్వామి జాతరకు భారీగా తరలివచ్చిన భక్తులు..
- స్వామివారికి ఘనంగా డోలోత్సవం
- జాతరలో ప్రభ బండ్లు ప్రత్యేకము

*రేగొండ, ప్రభాతవార్త* కోడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణం గోవింద నామస్మరణతో మారమ్రోగింది. శుద్ధ పాల్గున మాసంలో నిర్వహించే లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం జాతర కార్యక్రమాలు యధావిధిగా జరిగాయి. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు ఎడ్లబండ్లు, ప్రైవేటు వాహనాలలో భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఒంటె, ఏనుగు, గుర్రం, మేక తదితర ప్రభ బండ్లను అందంగా ముస్తాబు చేసి డప్పు చప్పుళ్ళు, కోలాటాలు, లంబాడి నృత్యాల నడుమ భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు మొక్కులు చెల్లించుకున్న

8 పేజీలో



2 లో..

## మెడికల్... మాయా..!

- నిబంధనలు పట్టని మందులు దుకాణాలు
- పరకాలలో మెడికల్ సిండికేట్..

*ప్రభాతవార్త-పరకాల:* మెడికల్ షాపుల్లో యథేచ్ఛగా నాసిరకం మందులు దందా కొనసాగుతోందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. హోల్‌సేల్ డ్రగ్ వ్యాపారులు, మెడికల్ దుకాణాల నిర్వాహకులు ధనార్జనే ధ్యేయంగా నిబంధనలకు తిలోదకాలిచ్చి తమ వ్యాపారాలను సాగిస్తున్నారు. హోల్‌సేల్ వ్యాపారులు మరింత బరితేగించి రిటైల్ దుకాణాలకు కొన్ని నాసిరకం కంపెనీల మందులను సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనేక సంఘటనలతో స్థానికంగా నాసిరకం మందులు బయట పడటంతో ఈ నాసిరకం మందుల దందా కొనసాగుతుందనే ఆరోపణలకు బలం చేకూరుస్తోంది.

**నిబంధనలు పట్టవు...!**

మెడికల్ షాపు నిర్వాహకులు నిబంధనలు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. మెడికల్ షాపుల ద్వారా వినియోగదారులకు ఫార్మసిస్టు ద్వారానే మందులను విక్రయించాలి. షాపుల పరిశుభ్రత పాటించాలని, గ్లాసులతో కూడిన ర్యాకులో మందులు ఉంచాలని, ఫ్రిజ్‌తో పాటు, రిజిస్టర్, బిల్ బుక్,



## పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

-జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య-

*వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :* త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సిబబంది మొదటి ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ వీడియయో కాన్ఫరెన్స్‌హాల్‌లో సంబంధిత అధికారులతో కలిసి ఎన్ఐసీ వారు రూపొందించిన సాఫ్ట్‌వేర్ వినియోగిస్తూ ఆన్‌లైన్ పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు.

9 పేజీలో

## హిందూ, ముస్లింల సోదర భావానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- రంజాన్ మాసాన్ని ముస్లింలందరూ ఆనందోత్సహాలతో జరుపుకోవాలి
- ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి సీతక్క

*ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త:* రంజాన్ మాసాన్ని ముస్లింలందరూ ఆనందోత్స హాలతో జరుపుకోవాలని,



2 లో..

# మెడికల్ మాయా..!

మొదటి పేజీ తరువాయి :

కాలం చెల్లిన మందులను ఎప్పటికప్పుడు తీసేయాల్సి ఉంటుంది. అలాగే శాంపిల్స్ మందులను విక్రయించొద్దు.ఈ నిబంధనల్లో ఏ ఒక్క దానికి కూడా మెడికల్ షాపుల యజమానులు పాటించిన దాఖలాలు లేవనే ఆరోపణలున్నాయి.

**దుకాణదారులే డాక్టర్లు...**

మెడికల్ దుకాణదారులు డాక్టర్ల అవతారమెత్తి అమాయక ప్రజలను దోచుకుంటున్నారు.ఈ దందా జోరుగా సాగుతోంది.రోగులకు డాక్టర్లు రాసిచ్చే ప్రిస్క్రిప్షన్(చీటీ) ఉంటేనే మెడికల్ షాపులలో మందులు ఇవ్వాల్సి ఉంది.ఎలాంటి చీటీ లేకున్నా ఏ మందు అడిగితే ఆ మందు ఇచ్చేస్తున్నారు.ఇచ్చే మందులకు ఎలాంటి బిల్లులు ఇవ్వడం లేదు.ఒకవేళ ఆ మందులు వాడిన రోగులకు మందు వికటిస్తే తాము అమ్మలేదని బుకాయించిన సంఘటనలు అనేకం ఉన్నాయి.

**పేరొకరిది..దుకాణం మరొకరిది...**

మెడికల్ షాపు ఏర్పాటు చేయాలంటే ఫార్మసీ సర్టిఫికేట్ తప్పనిసరి.ఆ సర్టిఫికెట్ ఆధారంగానే అధికారులు లైసెన్స్ జారీ చేస్తారు.వైద్యం వ్యాపారంగా మారిన క్రమంలో కొంతమంది ఫార్మసీ చేసి ఉన్నత చదువులు చదివే వారికి సంబంధించిన ఫార్మసీ సర్టిఫికెట్లను అద్దె రూపేణా తీసుకుని లైసెన్స్ కోసం తరఖాస్తు చేసుకుంటున్నారు.సర్టిఫికెట్‌లో ఉన్న పేరుతోనే లైసెన్స్ మంజూరవుతుంది.సదరు ఫార్మాసిస్టు షాపులో తప్పనిసరిగా ఉండి మందులు విక్రయించాల్సి ఉంటుంది.అవగాహన కూడా లేని వారితో మందులు విక్రయిస్తున్నారు.

**మెడికల్ సిండికేట్...**

మెడికల్ షాపుల యజమానులు సిండికేటుగా ఏర్పడ్డారు.నాణ్యతా లోపంతో తయారు చేసిన వివిధ రకాల మందులను అమ్మే హోల్‌సేలర్లు అతితక్కువ ధరపై వీటిని రీటైలర్లకు సరఫరా చేస్తున్నారు.ఈ మందుల ధరలు వారికి అసలు ధర కంటే 50 శాతం నుంచి 60శాతం వరకు తక్కువతో సరఫరా అవుతాయి.వీటిని బ్రాండెడ్ మందుల ధరతో రోగులకు అంటగడుతున్నారు.ఆ మందులనే డాక్టర్లు రాసేలా వారికి నజరానాలు అందిస్తున్నారు.

**నామమాత్రంగా తనిఖీలు...**

నిత్యం మెడికల్ షాపులను తనిఖీలు చేయాల్సిన ఔషధ నియంత్రణ శాఖ అధికారులు,యేడాదికి ఒక్కసారి కూడా తనిఖీ చేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి.ప్రతీ మూడు నెలల కొకసారి , ఆరు నెలలకు, ఏడాదికి మామూళ్లు ఠంచన్‌గా అందుతుండడంతో చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.అన్నీ సక్రమంగా ఉంటే అధికారులకు మామూళ్లు ఎందుకు ఇస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# 'హస్తం' ఎవరికో ?

మొదటి పేజీ తరువాయి :

ఎవరికి వారు టికెట్ కోసం ఆశపడుతున్నారు. అధిష్ఠానాన్ని ప్రసన్న చేసుకోని ఒక్క చాన్స్ ఇవ్వాలని వేడుకుంటున్నారు. టికెట్ వస్తే గెలిచినట్టేనని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్య, బీజేపీ అభ్యర్థిగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రకటించారు.

**నేడో రేపో తుది నిర్ణయం..**

వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఆరు స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఉండడంతో గెలుపు నల్లేరు మీద నడకే అని భావిస్తోంది. మంచి ఊపు మీద ఉన్న కాంగ్రెస్ అన్ని అంశాలు, సామాజిక సమీకరణాలు బేరీజు వేసుకుని అభ్యర్థి ప్రకటనలో ఓ కొలిక్కి వచ్చినట్లు సమాచారం. నేడో రేపో తుది నిర్ణయం ఢిల్లీలో జరుగుతుందని నేతలు చెబుతున్నారు. దీంతో టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. టికెట్ కోసం తమ గాడ్‌ఫాదర్లతో ముమ్మర ప్రయత్నం చేస్తున్నారు. హస్తం టికెట్ ఎవరిని వరిస్తోందో చూడాలి.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

మొదటి పేజీ తరువాయి :

ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, అడీషనల్ కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై మీడియా కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఐకేపీ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే చర్యలు చేపట్టి వాటిని పరిష్కరించాలని అన్నారు. గన్నీ సంచులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సీఎంఆర్ లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. ప్రణాళికతో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టాలని అన్నారు. ప్రతి మండలంలో ఏప్రిల్ ఒకటన ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మిగతా చోట్ల ఏప్రిల్ 10న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కావాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను గుర్తించి అందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హనుమకొండ జిల్లా నుండి కలెక్టర్ సిక్తాపట్నాయక్, అడీషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా, డీఆర్డీవో నాగ పద్మజ, జిల్లా సివిల్ సప్లై అధికారి వసంతలక్ష్మి, సివిల్‌సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ మహేందర్, అగ్రికల్చర్ జేడీ రవీందర్‌సింగ్, జిల్లా సహకార శాఖ అధికారి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టండి.....

వేసవి కాలం దృష్ట్యా రాష్ట్రంలో ఎక్కడ కూడా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి సరఫరాపై కలెక్టర్లు, అడీషనల్ కలెక్టర్లు, ప్రతి రోజు సమీక్ష నిర్వహించాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఎక్కడ కూడా తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్‌తో పాటు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అశ్విని, తానాజీ వాకాడే. అడీషనల్ కలెక్టర్లు, రాధికగుప్తా, వెంకట్‌రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధశుక్లా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వాటర్ సప్లై ఎస్ఈ ప్రదీప్‌చంద్ర అధికారులు పాల్గొన్నారు.

## పోషకలోపం ఉన్న చిన్నారులపట్ల
# ప్రత్యేక శ్రద్ధ వహించాలి

...సిడిపివో లావణ్యకుమారి

**చింతపల్లి,26,మార్చి,ప్రభాతవార్త:** పోషకలోపం ఉన్న చిన్నారులపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి ఎత్తు బరువులో మార్పు వచ్చేలా కృషి చేయాలని సిడిపివో లావణ్యకుమారి అన్నారు. చింతపల్లి మండల అంగన్వాడీ కేంద్రాలలో మంగళవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ సుగుణ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు ప్రభుత్వం సరఫరా చేసే బాలామృతం,గుడ్లు పంపిణీ చేయాలని, పోషకలోపం ఉన్న చిన్నారులపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి ఎత్తు బరువులో మార్పు వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు.నెలనెలా వారి ప్రగతిని పోషణ ఆప్‌లో నమోదు చేయాలని సూచించారు. గర్భిణీ, బాలింతలకు ఒక్కపూట సంపూర్ణ పౌష్టికాహారాన్ని అందజేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల హాజరు,రికార్డుల నిర్వహణ, అంగన్వాడీ టీచర్ల పనితీరును అభినందించి సంతృప్తి వ్యక్తం చేశారు.కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ పిల్లలకు పలకలు అలంపల్లి సంతోష్ జయశ్రీలు డొనేట్ చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆర్.పద్మావతి,అంజలి, వి.పద్మావతి,ఆయా సల్మాబేగం, తల్లులు,చిన్నారులు పాల్గొన్నారు.



# రైతు నేస్తం ద్వారా రైతులకు అవగాహన...

కాటారం, మార్చి 26, ప్రభాతవార్త



కాటారం రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో సమగ్ర వ్యవసాయ విధానం, ఆధునిక సాంకేతిక పద్ధతుల వినియోగంలో భాగంగా డ్రోన్ లను వినియోగించడం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను రాయితీ...

## -మరో నాలుగు రోజులు
## -మున్సిపల్ కమిషనర్ నర్సింహా

పరకాల, మార్చి 26, ప్రభాతవార్త



పరకాల మున్సిపల్ పరిధిలోని ఇళ్ళ యజమానులు తమ ఆస్తి పన్ను బకాయిలపై ఉన్న వడ్డీపై 90శాతం రాయితీ పొందడానికి మరో నాలుగు రోజులు మాత్రమే ఉందని ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ నర్సింహ ఒక ప్రకటణలో కోరారు. మున్సిపల్ పరిధిలో ఉన్న ఇంటి యజ మానులు చెల్లించాల్సిన ఆస్తి పన్ను బకా యిలపై ఉన్న 90శాతం రాయితీని ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందన్నారు.పన్ను బకాయిలను వసూలు చేయడానికి వచ్చే బిల్ కలెక్టర్‌కు గానీ, ఆన్‌లైన్ ద్వారా గానీ,మున్సిపల్ కార్యాలయంలో చెల్లించే అవకాశం ఉందన్నారు.ఈ అవకాశం ఈ నెల 31 వరకు మాత్రమే ఉందని,అను చెల్లింపు దారులంతా సకాలంలో చెల్లించాలని కమిషనర్ కోరారు.పట్టణ ప్రజలు ఈ అవకాశం వినియోగించుకొని గడువు లోపు ఇంటి పన్ను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## హిందూ, ముస్లీంల సోదరి భావానికి
# ప్రతీక ఇఫ్తార్ విందు

మొదటి పేజీ తరువాయి :



రంజాన్ మాసాన్ని ముస్లీంలందరూ ఆనందోత్సాహలతో జరుపు కోవాలని, పవిత్ర రంజాన్ మాసంలోఇఫ్తార్ విందులు హిందూ, ముస్లీంల మధ్య సోదర భావాన్ని పెంపొందిస్తాయని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం స్థానిక జమా మసీదు నందు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్‌తో కలిసి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ముస్లీం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. అనంతరం ముస్లీం సోదరులతో ఇఫ్తార్ విందు చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఆచరించే ప్రార్ధనలు, ఉపవాస దీక్షలు క్రమ శిక్షణను, ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని అన్నారు. ముస్లీంలు తమ పవిత్ర ప్రార్ధనలతో అల్లా దీవెనలు పొందాలని అల్లాను ప్రార్ధించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లీం, మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్, జిల్లా నాయకులు ఖలీల్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదం అంచున పగిడిపల్లి రహదారి

**చిన్నగూడూరు,మార్చి 26,ప్రభాతవార్త**

మండలకేంద్రం నుండి పగడిపల్లి, గుండంరాజుపల్లి మీదుగా రైతులు కేసముద్రం మార్కెట్‌కు వెళ్తుంటారని పగిడిపల్లి రోడ్డు ప్రమాధకరంగా మారడంతో ఆ దిశగా వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు. రహదారికి ఇరువైపులా రోడ్డుమార్గంలో దట్టమైన ముళ్లకంపలు అల్లుకోవడంతో పాటు రోడ్డుకు ఆనుకొని విద్యుత్ స్థంభాలు ఉండడంతో ప్రయాణికులు బ్రయభ్రాంతులకు గురవుతున్నారు. ఎదురెదురు వాహనాలు వస్తే ఒక వాహనం ముళ్లకంచెలోకి వెళ్లి ఆగాల్సి వస్తుందని ప్రయాణాకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు ఏ వాహనం ఎదురు వస్తుందోనని భయంతో వెళ్లాల్సి వస్తుందని ప్రజలు అంటున్నారు. రాత్ర వేళల్లో అయితే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేయల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు రోడ్డుకు ఇరువైపులా



ఉన్న ముళ్లకంపన తొలగించి అదేవిధంగా విద్యుత్ స్థంభాన్ని కూడా అక్కడి నుండి మార్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.




## ప్లాంటేషన్‌ను పరిశీలించిన డిఎఫ్ఓ

**గూడూరు,మార్చి 26,ప్రభాతవార్త**



గూడూరు ఫారెస్ట్ రేంజ్‌లోని ప్లాంటేషన్ పనులను డిఎఫ్ఓ విశాల్ బత్తుల పరిశీలించారు. ఈ మేరకు మంగళవారం గూడూరు రేంజ్‌లో పర్యటించి గ్రాస్ లాండ్స్‌లో జరిగిన పనులను తనికీ చేశారు. అదేవిధంగా భీముని జలపాదంతో పాటు అక్కడే ఉన్న వాచ్ షో రూమ్‌ను డిఎఫ్ఓ పరిశీలించారు. ఆయన వెంట ఎపిడిఓ చంద్రశేఖర్‌రావు, ఎఫ్ఆర్ఓ సురేష్, డిఆర్ఓలు, ఎఫ్ఎస్ఓలు, సిబ్బంది ఉన్నారు.

## సనాతన శివాలయానికి విరాళం

**గూడూరు,మార్చి 26,ప్రభాతవార్త**



గూడూరులోని సనాతన శివాలయ అభివృద్ధికి మండలంలోని అయోధ్యపురం గ్రామానికి చెందిన బీరవెల్లి తరుణ్‌కుమార్‌రెడ్డి మంగళవారం రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ మేరకు తరుణ్‌కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులు, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డిలు సదరు విరాళం చెక్కును ఆలయ చైర్మన్ రవీందర్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా భరత్‌కుమార్‌రెడ్డిని, వేణుగోపాల్‌రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు

## పదొవ తరగతి మిత్రునికి ఆర్ధికసాయం

**కేసముద్రంరూరల్,మార్చి 26,ప్రభాతవార్త**

మండలంలోని దన్నసరి గ్రామానికి చెందిన కొండా నాగయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న అతని పదొవ తరగతి 2002-03 బ్యాచ్‌కి చెందిన మిత్రులు స్నేహితుల వద్ద డబ్బులు సేకరించి రూ. 20వేలకు మిత్రుడు నాగయ్యకు అందజేసి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా నాగయ్య వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నద్దునూరి అశోక్ స్టాలిన్, మహేందర్, సంపత్, వాల్య, నాగేంద్రబాబు, బాలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మృత స్నేహితుని కుటుంబానికి ఆర్ధిక సహాయం

**ఇనుగుర్తి,మార్చి 26, ప్రభాతవార్త**



ఇటీవల మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్ధిక సహాయం అందచేసి కుటుంబానికి అండగా నిలుస్తున్నట్లు స్నేహితులు సాంబయ్య,కోట్టం శ్రీకాంత్,కొట్టం కమలాకర్‌లతోపాటు పలువురు స్నేహితులు తెలిపారు.మండల కేంద్రానికి చెందిన ఆవుల వీరన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందటంతో మండల కేంద్రంలోని జడ్పిఎస్ఎస్ పాఠశాలకు చెందిన 2002..2003 విద్యాసంవత్సరం 10వ తరగతికి చెందిన తోటి స్నేహితులు రూ.14వేలు ఆర్ధిక సహాయంను అందచేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు బూర రజనీకుమార్,సట్ల వెంకన్న,దేవులపల్లి సునీల్,కూటికంటి మధు,మల్లెపాక రమేష్,బొల్ల అశోక్,మాలోతు రమేష్,పసునూరి రమేష్,జాటోతు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## దాడిచేసిన ముగ్గురిపై కేసు నమోదు

**గార్ల, మార్చి26 ప్రభాతవార్త:**

ఓ యువకుడిపై దాఢి చేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎన్ జీనత్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి చంద్రగిరి గ్రామంలో మైనర్‌బాలికను ప్రేమించి బాలిక అదృశ్యంపై అదే గ్రామానికి చెందిన యువకుడు రమేష్ జైలుకు వెళ్ళివచ్చిన విషయం విదితమే. బాలికను ప్రేమించిన విషయంలో జైలుకు వెళ్ళి వచ్చిన విషయాన్ని మనుసులో పెట్టుకొని బాలికకు సంబందిత కుటింభికులు ముగ్గురు రోడ్డుపై అడ్డగించి దాఢిచేసి గాయపరచడమే కాక చంపుతామని బెదింపులకు పాల్పడినారని బాధిత యువకుడు రమేష్ పిర్యాదులో పెర్కొంటు మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో అందించిన పిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పెర్కొన్నారు.

## కారు అద్దాలు పగులగొట్టి రెండులక్షలు ఎత్తుకెళ్లిన దుండగులు

**జనగామ టౌన్, మార్చి26 ప్రభాతవార్త :**

కారు అద్దాలు పగులగొట్టి మరీ రెండులక్షలను ఇద్దరు దుండగులు ఎత్తుకెళ్లిన సంఘటన జనగామ జిల్లాకేంద్రంలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి బాధితుడి ఫిర్యాదుమేరకు సీఐ రఘుపతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. దేవరుప్పుల మండలం కడవెండికి చెందిన తుమ్మ ప్రతాప్‌రెడ్డి మంగళవారం జనగామ పట్టణంలోని సిద్దిపేట రోడ్డులోని ఐసీఐసీఐ బ్యాంక్‌లో నగదు డ్రాచేసి తరువాత ఎపీ 15 ఎజడ్ 8008నంబరుగల కారులోపెట్టి హైదరాబాద్ రోడ్డులోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ వద్ద పార్కింగ్ చేసి బ్యాంక్‌లోకి వెళ్లగా ఇదే అదనుగా భావించిన అతడిని వెంబడిస్తున్న ఇద్దరు దుండగులు కారుకు ముందుభాగంలోని సైడ్‌గ్లాస్‌లను పగులగొట్టి అందులోని డబ్బుతో హైదరాబాద్ వైపు పరారయ్యారని తెలిపారు. ఇది గమనించిన బాధితుడు ప్రతాప్‌రెడ్డి ఈవిషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా, పరారైన వారిని పట్టుకునేందుకు గాను ఎస్ఐ భరత్ తోపాటు క్రైం సిబ్బంది వారి గురించి గాలింపుచర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి మహిళా మృతి

**దుగ్గొండి, మార్చి 26, ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు చెరువులో పడి మహిళా మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. గ్రామస్తుల బందువ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన పర్లపల్లి విజయ(45) అనే మహిళా దుగ్గొండి పెద్ద చెరువు వద్ద బట్టలు పిండుకోవడానికి చెరువు వద్దకు వెళ్లిందన్నారు. బట్టలు పిండుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడిందన్నారు. చుట్టు పక్కల వారు గమణించి చూశారన్నారు. బందువలకు సమాచారం ఇచ్చారన్నారు. వచ్చి చూసే సరికి చెరువులో పడి మృతిచెందారన్నారు. స్థానిక పోలీసులు ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి వెళ్లి శవపంచనామా జరిపి కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు.

## బైక్ ఢీకొని వృద్దుడి మృతి

**జనగామ టౌన్, మార్చి26 ప్రభాతవార్త :**



బైక్ ఢీకొని వృద్ధుడు మృతిచెందిన సంఘటన జనగామ జిల్లాకేంద్రంలో నెలకొంది. సంఘటనకు సంబంధించిన ఎస్ఐ తిరుపతి తెలిపిన వివరాల మేరకు.. జనగామ మండలం శామీర్‌పేట గ్రామానికి చెందిన జక్కుల కొమురయ్య (60) కిరాణషాపుకు వెళ్లి రోడ్డు దాటే క్రమంలో పసరమడ్ల నుంచి జనగామకు వెళ్లుతున్న పల్సర్ బైక్ నడుపుతున్న పసరమడ్ల గ్రామానికిచెందిన రాగుల ప్రశాంత్ కొమురయ్యను వెనుక నుంచి ఢీకొట్టడంతో కాలువిరిగి తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. స్థానికులు 108ద్వారా జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మృతిచెందినట్లు తెలిపారన్నారు. కాగా, మంగళవారం కొమురయ్య కుమార్తె జిట్టె కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడు కొమురయ్యకు భార్య, ఇద్దరు కమార్తెలు ఉన్నట్లు తెలిపారు.

## తాటిచెట్టు నుంచి జారిపడి గీతకార్మికుడి మృతి

**తరిగొప్పుల, మార్చి26 ప్రభాతవార్త :**

తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడు మృతిచెందిన సంఘటన తరిగొప్పుల మండలకేంద్రంలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం... మండలకేంద్రానికి చెందిన తాళ్లపల్లి బక్కయ్యగౌడ్ (52) అనే గీతకార్మికుడు రోజుమాదిరిగానే తాటిచెట్టు ఎక్కి కల్లుగీసే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి చెట్టుపై నుంచి కిందపడినట్లు తెలిపారు. స్థానికులు, బంధువులు బక్కయ్యగౌడ్‌ను చికిత్సనిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు.

## ఎక్సైజ్ విస్తృత దాడులు

### - 2 కేసులు నమోదు

**హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 26 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ ఎకై ్స జ్‌స్టేషన్ పరిధిలో చింతలపాలెం, మఠంపల్లి మండలాల్లో నిర్వహించిన దాడులలో రెండు కేసులు నమోదు చేసినట్లు సిఐ నాగార్జునరెడ్డి మంగళవారం తెలిపారు. దాడుల్లో్ల భాగంగా చింతలపాలెం మండలం ఎర్రకుంటతండాకు చెందిన ఆంగోతు గోపి, పద్య ప్రసాద్‌లు రఘునాధపాలెంకు 6 లీటర్ల సారా తరలిస్తుండగా సారాతోపాటు హీరోస్ప్లెండర్ బండిని సీజ్ చేశామన్నారు. అలాగే చింతలపాలెం మండలం ఎర్రకుంటతండాకు చెందిన గుగులోతు రమేష్ ఇంటి నుండి5 లీటర్ల సారా, 200 కిలోల బెల్లం స్వాధీనం చేసుకొని, 800 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసి రమేష్‌పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐలు జగన్‌మోహన్‌రెడ్డి, దివ్య, సిబ ్బంది నాగరాజు, రుక్మారెడ్డి, నరేష్, ధనుంజయ్‌లు పాల్గొన్నారు.

## ఇన్స్యూరెన్స్ ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పిస్తుంది

మహాముత్తారం, మార్చి 26, ప్రభాతవార్త



బాధిత కుటుంబాలకు శ్రీరామ్ లైఫ్ ఇన్స్యూరెన్స్ చెక్కును ఏజిఎం అట్ల సురేష్, టేకుమట్ల గ్రామ మాజీ సర్పంచ్ నర్సయ్య మరియు పెద్దపల్లి బ్రాంచ్ సేల్స్ ఆఫీసర్ బొద్దున రమేష్ గారి చేతుల మీదుగా చెక్కు పంపిణి చేశారు. శ్రీరామ్ లైఫ్ ఇన్స్యూరెన్స్ పాలసీ పొంది 2 నెలలో గుండె పోటుతో మృతి చెందిన కొయ్యడ దేవేంద్ర కుటుంబానికి లైఫ్ ఇన్స్యూరెన్స్ చెక్కుని నామిని అయినటువంటి వారి అబ్బాయి రాజ్‌కుమార్ కు 5,87,250 రూపాయల చెక్కుని గ్రామ పంచాయితీ ఆవరణలో అందజేశారు. ఇన్స్యూరెన్స్ అనేది సంపాదించే వ్యక్తి ఏ కారణం చేతనైనా చనిపోతే కుటుంబానికి అండగా ఉంటుందని శ్రీరామ్ లైఫ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ ఏజీఎం అట్ల సురేష్ లు అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బ్రాంచ్ మేనేజర్ వెంకట్రాజ్యం మరియు మంచిర్యాల బ్రాంచ్ మేనేజర్ రాజు, స్వాతి, డిఓలు వివేక్ గారు, తిరుమల, గజ్జెల స్వాతి బ్రాంచ్ ఎంప్లాయిస్ ప్రశాంత్, మహేందర్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందించాలి

**- శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు**

కాటారం, మార్చి 26, ప్రభాతవార్త



భూపాలపల్లి లో యోధ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ లో కాటారం మండలం గుండ్రాత్‌పల్లి గ్రామానికి గజ్జల సమ్మయ్య, గజ్జల రజితకు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కాగ వారిని మరియు మంథని నియోజకవర్గ పలువుకి రోగులను శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీను బాబు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేల చూడాలని సూచించారు. వారివెంట ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి-రమేష్, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రభబండ్లను ప్రారంభించిన పెండెం రామానంద్

నర్సంపేట, మర్చి 26, ప్రభాతవార్త



ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా నర్సంపేట పట్టణం సర్వాపురం కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొప్పు అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభ బండిని ఏర్పాటుగా ముఖ్య అతిథిగా విచ్చేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభబండ్లను ప్రారంభించిన బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు

నర్సంపేట, మార్చి 26, ప్రభాతవార్త



ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొమ్మాల లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా నియోజకవర్గ ప్రజలకు లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు ఉండాలని నర్సంపేట నియోజకవర్గ నాయకులు డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఏర్పాటు చేసిన ప్రభ బండ్లను జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. అంగరంగ వైభవంగా జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, జిల్లా ఉపాధ్యక్షులు కంబంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో-కన్వీనర్ కట్ల రాంచంద్రా, పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు, పట్టణ కౌన్సిలర్స్, మండల అధ్యక్షులు ఆబోతు రాజు, గంగిడి మహేందర్ రెడ్డి, బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, నేదురు రాజేందర్, సొంటిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, సంగెపు శంకర్, మండల ఇంచార్జిలు, బీజేవైఎం అధ్యక్షులు, మహిళా మోర్చా,నియోజకవర్గ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వివిధ మోర్చాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మినర్సింహస్వామి జాతర

చెన్నారావుపేట, మార్చి 26, ప్రభాతవార్త



మండలంలోని కోనాపురం గ్రామంలో ఉన్నటువంటి శ్రీలక్ష్మినర్సింహస్వామి జాతర వైభవంగా సాగింది. ప్రతి యేటా హోలిపర్మదినాన్ని పురస్కరించుకొని ఇక్కడ జాతర జరుగనుంది. ఇందులో భాగంగానే సోమవారం రాత్రి నుండి మంగళవారం వరకు జాతర కన్నుల పండుగగా కొనసాగింది. సమీపంలోని గ్రామాల ప్రజలు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. పాడిపంటలతో పిల్లాపాపలు చల్లంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. కోరిన వారి కోర్కెలు తీర్చే నర్సింహస్వామి ప్రతి ఇంటిలో కొలువై ఉంటారన్నారు. అలాగే ఆలయ అర్చకులు కశివొజ్జుల కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి దూప దీప నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు జరిపించారు.

**జాతరలో ప్రభబండ్ల సందడి....**

కోనాపురం లక్ష్మినర్సింహస్వామి జాతరలో ప్రభబండ్లు సందడి చేశాయి. అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో ప్రభబండ్లు తరలిరాగా గుట్ట చుట్టు తిరగసాగాయి. ఇందుకు భక్తులు, అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. కాగా తహసీల్దార్ ఫణికుమార్, ఆర్ఐ స్వామిలు జాతరకు వచ్చి భగవంతున్ని దర్శించుకున్నారు. అలాగే ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా ఎస్ఐ అరుణ్ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.


**నక్కలగుట్టతండాలో....**

మండలంలోని ఉమ్మడి ఎల్లాయిగూడెం గ్రామ పరిధిలో ఉన్నటువంటి నక్కలగుట్ట నర్సింహస్వామిజాతర వైభవంగా కొనసాగింది. సమీప గిరిజన తండాలు గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు తగిన వసతులు కల్పించారు. అలాగే పోలీసులు సైతం బందోబస్తు ఏర్పాటు చేశారు.



# కాటారం వార్త

**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహముత్తారం**



## ఆర్థిక సహాయం అందజేత

కాళేశ్వరం, మార్చి 26, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం పల్గుల గ్రామంలో గతవారం క్రితం గుండె పోటుతో మరణించిన నిరుపేద కుటుంబానికి చెందిన నిట్టూరి అనిల్ కుటుంబానికి పల్గుల కుంట్లం గ్రామాలకు చెందిన యూత్ సభ్యుల ఆధ్వర్యంలో అనిల్ కుటుంబానికి 50 కిలోల బియ్యం వంట సామాగ్రి తో పాటు రూ. 1000 లు ఆర్థిక సహాయం అందజేశారు. యూత్ సభ్యులకు ఇరు గ్రామాల ప్రజలు అభినందించారు. ఈ క్యాక్రమంలో మచ్చ రాజేష్, రాగం రాజేందర్, బర్ల కుమార్, లేతకరి భాస్కర్, నిట్టురి శ్రీకాంత్, నిట్టూరి కరుణాకర్, మంద సమ్మయ్య, నిట్టూరి శంకర్, మంద బానేష్, చిట్యాల రవి, నిట్టూరి సురేష్, నిట్టూరి సంతోష్, నిట్టూరి రమేష్, తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శ

కాటారం, మార్చి 26, ప్రభాతవార్త



కాటారం మండలంలోని గారెపల్లి లో తోట సమ్మయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా గంట సమత మృతిచెందగా వారి కుంటుంబాన్ని, బయ్యారంలో రాంభాయ్ మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారివెంట ఎంపీపీ పంతకాన సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి-రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, సింగిల్ విండో డైరెక్టర్ చీమల సత్యం, మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమారు, ఎరవెల్లి విలాస్ రావు, జాగరి రాజబాబు, మేడిపల్లి కిరణ్, తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

కాటారం, మార్చి 26, ప్రభాతవార్త

కాటారం మండల కేంద్రంలోని గారెపల్లికి చెందిన తోట సమ్మయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పెద్దపెల్లి జడ్పిచైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధుకర్ మంగళవారం పరామర్శించారు. మృతుని ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారితోపాటు బిఆర్ఎస్ నాయకులు చీమల వంశీ, తదితరులు ఉన్నారు.



# తెలంగాణలో ముదురుతున్న ఎండలు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

రాష్ట్రంలో ఎండలు ముదురుతున్నాయి. పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు సెగలు చిమ్ముతున్నాయి. గత రెండు రోజులుగా ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికంటే రెంటు నుంచి మూడు డిగ్రీలు అధికంగా రికార్డవుతున్నాయి. రాగల ఐదు రోజుల్లో ఇవి మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉదయం వేళల్లో పొగ మంచు వాతావరణం నెలకొనే అవకాశం ఉంది. ఉష్ణోగ్రతలు గరిష్టంగా 37, కనిష్టంగా 24 డిగ్రీలు నమోదయ్యే అవకాశాలున్నాయి. తరువాత 48 గంటల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 38 డిగ్రీలకు పెరిగే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ



కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో కూడా సగలు ఉష్ణోగ్రతలు గరిష్టంగా 38 నుంచి 41 డిగ్రీలు నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలిపింది. రాష్ట్రంలో మంగళవారం ఉష్ణోగ్రతల తీవ్రత మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది.

12 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది : నిర్మల్, నిజామాబాద్, కొమరంభీం, ఆదిలాబాద్, భద్రాద్రి, కొత్తగూడెం, జయశంకర్, భూపాలపల్లి, మంచిర్యాల, రంగారెడ్డి, పెద్దపల్లి, ములుగు కరీంనగర్, వరంగల్ జిల్లాలు ఆరెంజ్ అలర్ట్ జాబితాలో ఉన్నాయి. ఈ జిల్లాల్లో ఉష్ణోగ్రత్తలు 40 డిగ్రీలకు పైనే నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

## విద్యార్థులను అభినందించిన కలెక్టర్

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:



హనుమ కొండ బాలసముద్రంలోని గురుకుల్ స్కూల్ విద్యార్థులు ఇటీవల హైదరా బాద్‌లో నిర్వహించిన పోటీల్లో పలు అవార్డులు, నగదు ప్రోత్సాహకాల్ని అందు కోగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అభినందనలు తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టర్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో గురుకుల్ స్కూల్ విద్యార్థులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా మంగళవారం కలువగా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు యూనిఫైడ్ క్యాష్ అవార్డు, సుచిర్ ఇండియా యంగ్ జీనియర్ అవార్డు, ఇన్స్పైయిర్ మ్యాక్ అవార్డు, క్వెస్ట్ ఒలింపియాడ్ క్యాష్ అవార్డు, నంది అవార్డులను అందుకున్నట్లు పాఠశాల ప్రతినిధులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## పోలింగ్ అధికారుల మొదటిదశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

### -జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్


ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

లోక్‌సభ ఎన్నికల విధులలో పోలింగ్ అధికారుల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని ఎన్ఐసి హాలులో వివిధ శాఖల అధికారులతో రాండమైజేషన్ ప్రక్రియపై మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది కేటాయింపు వివరాలతో పాటు, వారికి మొదటి దశ శిక్షణ కార్యక్రమంపై చర్చించారు. ఎన్నికల విధులలో పాల్గొనే పోలింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని మార్చి 31, ఏప్రిల్ 1, 2 తేదీల్లో హనుమకొండలోని కేడీసీలో, పరకాలలోని పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రాధికగుప్తా, వెంకట్‌రెడ్డి, ట్రైని కలెక్టర్ శ్రద్ధశుక్లా, డీఆర్‌వో వైవి.గణేష్, ఎన్ఐసిడిఐ ఓ విజయ్‌కుమార్, సిపివో సత్యానారాయణరెడ్డి, డీఐఈవో గోపాల్, ఈడియం శ్రీధర్, కలెక్టర్ సూపరింటెండెంట్ సురేష్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా జరుగుతున్న ఎర్రగట్టు వెంకన్న బ్రహ్మోత్సవాలు

హసన్ పర్తి ప్రభాతవార్త:

శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు, ఈవో, ఆలయ పూజారులు కలిసి ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు. మార్చి 25 నుంచి 29 వరకు ఐదు రోజులపాటు వైభవంగా నిర్వహించుకునే వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు స్వామివారి కళ్యాణంతో ప్రారంభమై, ఐదు రోజులపాటు భక్తులకు కనువిందు చేయనున్నారు. 25 రాత్రి మూడు గంటల వరకు నిర్వహించిన స్వామివారి కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. వరంగల్ ఉమ్మడి జిల్లాతో పాటు కరీంనగర్, ఖమ్మం, నల్లగొండ, హైదరాబాద్ తదితర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. అదే క్రమంలో మంగళవారం సైతం పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు ఆరెల్లి వెంకటస్వామి, పెద్దమ్మ సురేష్, కనుపర్తి రాజులు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను కల్పించినట్లు వారు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది తమ క్యాంపులను ఏర్పాటు చేసుకొని విధులు నిర్వహిస్తున్నారు. భక్తులకు సౌకర్యంగా ఉండే విధంగా ప్రత్యేక దర్శనం టికెట్లను ఏర్పాటు చేసి సులువుగా దర్శనం అయ్యే విధంగా చూస్తున్నట్లు ఈవో కిషన్ రావు తెలిపాడు. మరో మూడు రోజుల పాటు స్వామివారు భక్తుల ముడుపులను



అందుకొని వారు కోరిన కోరికలను తీర్చుటకు వేచి ఉంటాడని, కావున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కోరికలను, బాధలను స్వామివారికి విన్నవించి, ఆయన అనుగ్రహం పొందాలని తెలిపాడు. భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా ఉత్సవ కమిటీ సభ్యులు అనునిత్యం స్వామివారి ప్రాంగణంలోనే ఉండడం జరుగుతుందని ఈవో తెలిపాడు. జాతర ప్రాంగణంలో తినుబండారాలు, పిల్లలు ఆడుకొనుటకు అనేక ఆట వస్తువులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



### -అయ్యగార్ల దోపిడీ ఆపాలి...

శ్రీ ఎర్రగడ్డ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా తమ బాధలను వెంకన్న స్వామికి చెప్పుకుందామని వచ్చినటువంటి భక్తులకు అయ్యగార్ల రూపంలో తీవ్రమైన ఆవేదన కలుగుతుందని అనేకమంది భక్తులు వాపోతున్నారు. గంటల కొదీన్ద క్యూలైన్‌లో నిలబడి వస్తున్న భక్తులను కాదని, కాసులు చూపిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించ డమే కాకుండా దగ్గర ఉండి రాజం మర్యాదలు చేయడం అనేక వివాదా లకు దారితీస్తుంది. ఎవరైతే ఘనంగా కనబడతారు. వారిని గర్భగుడిలోనికి పిలిచి వేలకు కొద్ది రూపాయలను పనిచేస్తుఆన్నరని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డబ్బుల బరువును బట్టి మంత్రాలు చదవడం జరుగుతుందని, 500 ఇస్తే ఐదుగురి పేర్లు, 300 ఇస్తే ముగ్గురి పేర్లు చదివి తమ దోపిడిని వైర్గతంగానే నిరూపించు కుంటున్నారు. రియల్టర్లు, కత్తపెల్లి కొడుకులు, పలుకుబడి కలిగిన వ్యక్తులు గుడికి రావాలంటేనే భయపడే విధంగా అయ్యగార్ల ప్రవర్తన ఉంటుందని భక్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అయ్యగార్ల ప్రవర్తన మారకపోతే రానున్న రోజుల్లో గుడి పవిత్రత దెబ్బతిని గుడి ఆదాయం గణనీయంగా తగ్గుతుందని భక్తులు హెచ్చరిస్తున్నారు. కొంతమంది భక్తులు తమ మొక్కులును హుండీలో వేయుటకు ప్రయత్నిస్తున్నప్పటికీ వారిని నివారించి తమ హారతి పల్లాలు చాపడం జరుగుతుందని, ఇలాంటి దోపిడి పనులను గ్రామ ప్రముఖులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఈవో అరికట్టుటకు ప్రయత్నం చేయాలని భక్తులు కోరుకుంటున్నారు.




## కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

పరకాల, మార్చి 26, ప్రభాతవార్త



పరకాల పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సుమారు 50మంది మంగళవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరడం జరిగిందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. చేరిన వారిలో కుంకుమేశ్వర ఆలయ మాజీ డైరెక్టర్ బండి శ్రీధర్, బిఆర్ఎస్ పదో వార్డు ప్రధాన కార్యదర్శి దోర్నాల కుమార్, ఉపాధ్యక్షులు మామిడి వెంకటేష్, సీనియర్ నాయకులు దుప్పటి సదయ్య, లడే రామారావు, తోట రమేష్, యూత్ నాయకులు వంతడుపుల రామకృష్ణ, జిల్లెల్ల సాయికుమార్, సయ్యద్, జహీర్, పసుల ఆశిష్‌దీపక్, తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, పదో వార్డు కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్, పంచగిరి జయమ్మ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొట్టమొదట బ్రెయిన్ ట్యూమర్ తొలగించిన వైద్యులు

ప్రభాతవార్త- బాలసముద్రం:



కాకతీయ మెడికల్ కాలేజ్ సూపర్ స్పెషాలిటీ న్యూరో సర్జరీ విభాగంలో మొట్టమొదటిసారిగా బ్రెయిన్ ట్యూమర్ చికిత్స చేయడం జరిగింది. హనుమకొండ జిల్లా ఉప్పల్ గ్రామానికి చెందిన బుర్ర స్వరూపకు బ్రెయిన్‌లో ట్యూమర్ పెరగడంతో ఆమెకు తీవ్రమైనటువంటి తలనొప్పి, తల నుండి కాళ్ల వరకు తీవ్రమైనటువంటి నరాల బాదపడుతుంటే ఆమె హాస్పిటల్‌కు రావడం జరిగింది. హాస్పిటల్లో న్యూరో సర్జరీ విభాగం హెచ్‌వోడి డా.మహ్మద్ సికిందర్, అసిస్టెంట్ ప్రొఫేసర్ డా.సచిన్, వీరేష్, అనస్తీసియా, డాక్టర్లు మురళి, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ శస్త్ర చికిత్స చేయడం జరిగింది. ఈ శస్త్ర చికిత్సకు 5 నుండి 6లక్షల ఖర్చు ఉంటుందన్నారు. రోజు ఆమె డిశ్చార్జి చేయడం జరిగిందన్నారు. ఆమెకు ఈ శస్త్ర చికిత్స చేయడం విజయవంతం కావడంతో ఎంజీఎం సూపర్డెంట్ డా.వి.చంద్రశేఖర్, కేఎమ్‌సీ ప్రిన్సిపాల్ డా.డి.మోహన్‌దాస్‌లు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ డా.చంద్రశేఖర్, నర్సింగ్ ఆఫీసర్‌లు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేసిఆర్‌ను కలిసిన కడియం కావ్య

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:



బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కల్లకుంట్ల చంద్రశేఖర్ రావుని బుదవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో బిఆర్ ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌కి పుష్పగుచ్చం అందజేసి తనపై నమ్మకంతో వరంగల్ ఎంపి అభ్యర్థిగా ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ఘన విజయం సాధించాలని మాజీ సీఎం బిఆం ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్‌ను డా.కడియం కావ్యను ఆశీర్వదించారు.

## కోటంచ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న మహబూబాబాద్ బిజెపి అభ్యర్థి సీతారాం నాయక్

**ములుగు, మార్చి 26, ప్రభాతవార్త :**
కోటంచ లక్ష్మి నరసింహ స్వామిని మహబూబాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ పూజారులు ఆయనకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు జరిపించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.






# నిప్పులాంటి మనిషి పై నిందలా

### సోషల్ మీడియాలో విష ప్రచారం సరికాదు
### మంత్రి సీతక్కను విమర్శిస్తే ప్రజాగ్రహం తప్పదు
### కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె జయపాల్ రెడ్డి



**ములుగు, మార్చి 26, ప్రభాతవార్త :**
మంత్రి సీతక్క ఎదుగుదలను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని అందుకే ఆమెపై సోషల్ మీడియాలో పిచ్చి రాతలు రాయిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె జయపాల్ రెడ్డి అన్నారు. సబ్ రిజిస్ట్రార్ తస్లీమా విషయంలో మంత్రి సీతక్కను ట్రోల్ చేయడం సిగ్గుచేటని ఆయన తెలిపారు. సేవా కార్యక్రమాలు చేసే వాళ్లు పిలిస్తే ఏ నాయకులైన వెళ్తారని, సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆ కార్యక్రమం నిర్వహిస్తున్న వారి గురించి మాట్లాడటం కానీ, ఫోటోలు దిగడం సహజమని అంతా మాత్రాన వారి వ్యక్తిగత జీవితంలో విషయాలను నాయకులపై రుద్దడం సరికాదని అన్నారు. మంత్రి సీతక్కను ఓడించడానికి అప్పటి అధికార పార్టీ, ఇప్పటి ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ సర్వ ప్రయత్నాలు చేసిందని అది జరుగుక పోవడంతో ఇప్పుడు మంత్రిని బద్నాం చేయడానికి ఇలాంటి చిల్లర పనులు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అసలైన దొంగలు, లంగలు బిఆర్ఎస్ నేతలేనని దానికి నిదర్శనం ఎంఎల్సి కవిత అరెస్టు అని, వేల కోట్ల కుంభ కోణాలు చేసిన వీళ్ల అవినీతి, దందాల గురించి మాట్లాడుతుంటే నవ్వస్తుందని ఆయన తెలిపారు. మొన్నటి ఇసుక విషయంలో కానీ, నిన్నటి అధికారిని విషయంలో కానీ మంత్రి సీతక్కకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. ప్రజలే తప్పా పైసల గురించి ఆలోచించని గొప్ప నాయకురాలు మంత్రి సీతక్క అని, అలాంటి వ్యక్తిపై తపుడు ఆరోపణలు చేసిన, సోషల్ మీడియాలో పిచ్చి రాతలు రాసిన చూస్తూ ఊరుకునేది లేదని, చీల్చి చెండాడుతామని, అవసరమైతే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని జయపాల్ రెడ్డి హెచ్చరించారు.

## సమయపాలన పాటించని పశు వైద్యశాల సిబ్బంది



**ప్రభాతవార్త కన్నాయిగూడెం**
కన్నాయిగూడెం మండలంలోని ప్రభుత్వ పశువైద్యశాల సిబ్బంది సమయపాలన పాటించడంలేదని మండలప్రజలు మండిపడుతున్నారు. పశువైద్యశాల విధులకు సిబ్బంది ఏసమయంలో వస్తారో,ఎప్పుడు వేళ్తారో తెలియని పరిస్థితి దాపరించిందని అవేదనా వ్యక్తపరుస్తున్నారు.వైద్యశాలకు సిబ్బంది ఉదయం పదిగంటలకు వచ్చి పన్నేండు గంటలకు వైద్యశాలను మూసివేస్తారని,వైద్యశాల సమయపాలనా ఏమిటాని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పశువైద్యశాలకు వచ్చినా పశువుల మందులు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి. ఏజెన్సి మండలంలో జిల్లా స్థాయి అధికారులు కాని,ప్రజా ప్రతినిధులు కాని మండల పాలన విధానం పై దృష్టి సారించకపోవడమే ఇలాంటి సమస్యలకు కారణమని మండలంలోని ప్రజలు,ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నారు.

## సికెఎం ప్రసూతి ఆస్పత్రిలో కొండా సుష్మిత పటేల్ జన్మదిన వేడుకలు

### పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా నాయకులు.. గోపాల్ నవీన్ రాజ్

**పోచమ్మ మైదాన్, మార్చి 26, ప్రభాతవార్త**
పేదల ఆశాజ్యోతి, అందరి అభిమాన నాయకురాలు కొండా సురేఖ, ముళీధర్‌రావు దంపతుల కుమార్తె కొండా సుష్మిత పటేల్ జన్మదినం సందర్భంగా వరంగల్ పాత కూరగాయల మార్కెట్‌లోని సికెఎం ప్రసూతి ఆస్పత్రిలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో ఆస్పత్రికి నాలుగు జంబో కూలర్సు అందించారు. పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను బాలింతలకు అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ రాజు మాట్లాడుతూ కొండా సుష్మిత పటేల్ జన్మదినం సందర్భంగా పదిమందికి ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేయాలనే ఉద్దేశంతో కొండా సుష్మిత పటేల్‌కు ఆస్పత్రి గురించి తెలపగా చలించిన ఆమె వెంటనే నాలుగు జంబో కూలర్సు ఆస్పత్రికి బహుకరించి తండ్రికి తగ్గ కూతురిగా పెద్దమనసు చాటుకుందన్నారు. నాలుగు కూలర్లు బహుకరించడం పట్ల రోగులతో పాటు ఆస్పత్రి సూపరిటెండెంట్ ఎఓ అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిపి కార్యదర్శి మీసాల ప్రకాశ్, కార్పొరేటర్లు గుండేటి నరేందర్, చింతాకుల అనిల్ కుమార్, వస్కుల బాబు, మాజీ కార్పొరేటర్లు జారతి రమేష్, కూరగాయల మార్కెట్ అధ్యక్షులు భారతి శ్రీనివాస్, గోరంటాల రాజు, భాసపాక సదానందం, ఐలోని వెంకన్న, కాంగ్రెస్ శ్రేణుల పెద్దఎత్తున పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు సీతారాం నాయక్ పరామర్శ

### అంతిమ యాత్రలో పాల్గొన మాజీ ఎంపీ



**వెంకటాపూర్, మార్చి 26, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన ఎంబటి శృశాంత్, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఇమ్మడి ఉమేష్‌లు సోమవారం రోడ్డు ప్రమాదంలో ఆకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి, మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ అంత్యక్రియలకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ములుగు బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, కొత్త సురేందర్, జవహర్ నాయక్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపు

### సంరక్ష హస్పిటల్ డైరెక్టర్ పోలా నటరాజ్




**పోచమ్మ మైదాన్, మార్చి 26, ప్రభాతవార్త**
సంరక్ష మల్టీ స్పెషాలిటీ హస్పిటల్ వారి ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా గ్రేటర్ వరంగల్ నగరంలో పేద, మధ్య తరగతి ప్రజల కోసం ఉచిత డయాబెటిక్, స్క్రీనింగ్ క్యాంపులు విజయవంతంగా నిర్వహించ బడుతున్నాయని సంరక్ష మల్టీ స్పెషాలిటీ హస్పిటల్స్ డైరెక్టర్ పోలా నటరాజ్ తెలిపారు. ఈ క్యాంపుల్లో ప్రముఖ వైద్య డాక్టర్లు పాల్గొని అనేక సమస్యలతో బాధ పడుతున్న బాధితులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వరంగల్ నగరంలోని ఓ ప్రయివేటు హాల్‌లో ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపును పెద్ద ఎత్తున ఏర్పాట చేశారు. ఈ కార్యక్రమంలో సంరక్ష హస్పిటల్ సిబ్బంది, రవికిరణ్, సృజన్, మహేష్, రాజ్‌కుమార్, మహేష్, సుమలత, సారిక, రమాదేవి, స్వర్ణలత, తదితరులు పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ క్యాంపులో 150 మందికి ఉచితంగా రక్త పరీక్షలు, వైద్య సేవలు అందించారు. అందులో 61 మందికి మధుమేహం, రక్తపోటును గుర్తించారు.

## బిజెపి ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్ వాహన తనిఖీ

**ములుగు, మార్చి 26, ప్రభాతవార్త :**
మహబూబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ వాహనాన్ని వెంకటాపూర్ మండల కేంద్రంలోని చెక్ పోస్టు వద్ద పోలీసులు మంగళవారం తనిఖీ చేశారు. సీతారాం నాయక్ వాహనం దిగి పోలీసులకు సహకరించారు.



## వృద్ధాశ్రమంలో ఘనంగా కొండా సుష్మిత పటేల్ జన్మదిన వేడుకలు

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేణం ప్రవీణ్ కుమార్

**పోచమ్మ మైదాన్, మార్చి 26, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ మహానగరంలోని స్వయం కృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేణం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, మురళీధర్ రావు దంపతుల కుమార్తె కొండా సుష్మిత పటేల్ (చిట్టెక్క) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని సుమారు 80 మంది వృద్ధులకు ఆశ్రమ సిబ్బందికి నూతన వస్త్రాలను బహుకరించి వారితో కేక్ కటింగ్ కట్ చేయించారు. పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొడిశాల వరుణ్ గౌడ్, గొడిశాల సాయిరాం గౌడ్, గొడిశాల వెంకట్ గౌడ్, గావణి ప్రవీణ్ గౌడ్, నల్లెల వరుణ్ పటేల్, మహిళ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



## గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేయాలి

### గిరిజనులకు చెరువులపై హక్కులు కల్పించాలి

### సిద్ద బోయిన సురేంధర్

**ఏటూర్‌నాగారం, మార్చి 26, ప్రభాతవార్త:**
ఏజెన్సీలో గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని, ఏజెన్సీలోని చెరువులు, కుంటలు, జలాశయాలపై పూర్తి హక్కులను గిరిజనులకు కల్పించాలని, మత్స్య సంపదను పెంపొందించాలని ఆ సంఘం అధ్యక్షుడు సిద్ద బోయిన సురేంధర్ ఆధ్వర్యంలో ఐటిడిఏ పివోకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీలో మత్స్య పంపదను అభివృద్ధి చేయడానికి పుష్కలమైన వాగులు, వంకలు, చెరువులు, కుంటలు మరియు జలాశయాలు ఉన్నాయని మత్స్య సంపద వృద్ధి చేయడం వల్ల నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించబడుతాయని అన్నారు. గిరిజన మహిళా మార్కెటింగ్ సంఘాలను ఏర్పాటు చేసి వివిధ రకాల చేపల వంటకాల కొరకు మహిళలకు శిక్షణ ఇప్పించాలని ఈ సందర్భంగా పీవోను కోరారు. గిరిజన మత్స్య కారులకు వలలు, మోటార్ సైకిళ్లు, పడవలు, సీతల యంత్రాలు, మార్కెటింగ్ సేల్స్, మార్కెటింగ్ షెడ్స్, మత్స్య కారుల కమిటీ భవనాలు ఐటిడిఏ ద్వారా ఏర్పాటు చేయాలని పీవోను కోరారు. అనంతరం ఐటిడిఏ ఆవరణలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆ సంఘ ఉపాధ్యలుగా ఎట్టి పాపారావు, ప్రధాన కార్యదర్శిగా ఆలం భాస్కర్, సహాయ కార్యదర్శిగా నరేంధర్, కోశాధికారిగా ఆదినారాయణ, ఆర్గనైజింగ్ సభ్యుడుగా సుధాకర్, శ్రీనివాస్, సాంబయ్య, జనార్ధన్, చంద్రయ్య, కృష్ణారావు, శ్రావణ్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




## దేశాయ్‌పేట్ రోడ్డుపై మంచినీటి పైపులైను లీకేజీ

### 4 నెలలు గడిచినా పట్టించుకోని ప్రజాప్రతినిధులు, బల్దియా అధికారులు





**పోచమ్మ మైదాన్, మార్చి 26, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ నగరంలోని మంచినీటి సరఫరా అయ్యే పైపులైన్లు లీకేజల గురించి బల్దియా ప్రధాన కార్యాలయంలో సమావేశాలే తప్ప లీకేజీల మరమ్మతుల పురోగతిపై ఎటువంటి సమాధానం లేదు. నగరంలోని అనేక చోట్ల మంచినీటి పైపులైన్లు లీకేజలు అవుతున్నాయని ప్రజలు మొర పెట్టుకున్నా ఎన్నిసార్లు గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ చుట్టూ తిరిగి అనేక ఫిర్యాదులు అందించినా సంబంధిత అధికారులు స్పందించడం లేదు. బల్దియా అధికారుల దృష్టికి తీసుకొచ్చినా పట్టి పట్టనట్టుగా వ్యవహరించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 22వ డివిజన్ పరిధిలోని పోచమ్మ మైదాన్ నుంచి దేశాయిపేట్ రోడ్డు లేబర్ అడ్డా సమీపంలో గత నాలుగు నెలలుగా మంచినీటి మెయిన్ పైపులైను లీకేజీ అవుతుందని స్థానికులు, ప్రజాప్రతినిధులకు బల్దియా అధికారులకు తెలిపినా స్పదించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంచినీటి మెయిన్ పైపులైను లీకేజీలతో నీరు కలుషితం అవ్వడమే కాకుండా లీకేజీ అయిన చోట్ల రోడ్డుపై పాకురు పట్టి వాహనదారులు జారి పడుతున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. నెలలు గడిచినా పట్టించుకోని అధికారులపై మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## యస్‌బిఐటిలో ఐదురోజుల ఐడియాథన్ వర్క్‌షాప్ ప్రారంభం

*ఖమ్మం విద్యావిభాగం,మార్చి 26, ప్రభాతవార్త:-*
సృజనాత్మకతతోనే మానవమనుగడ సాధ్యమవుతుందని యస్‌బిఐటి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అభిప్రాయపడ్డారు. మంగళవారం కళాశాలలో ఐడియాథన్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా హాజరైన జి.కృష్ణ మాట్లాడుతూ మారుతున్న సమాజంలో మానవజాతి అభివృద్ధి చెందాలంటే సృజనాత్మకత అవసరమని,అందుకు అవసరమైన సూచనలను వారు ఈ సందర్భంగా విద్యార్ధులతో పంచుకున్నారు.ఆర్‌డివో వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వర్క్‌షాపు ఐదు రోజుల పాటు జరుగుతుందని,ఈ వర్క్‌షాపులో విద్యార్థుల ఆలోచనలకు ఒక రూపాన్ని ఇచ్చి ఒక మంచి నమూనాగా తీర్చడంపై పూర్తి అవగాహన కలుగుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి తెలిపారు.విద్యతో పాటుగా ఇటువంటి వర్క్‌షాప్‌లు నిర్వహించడం వల్ల విద్యార్ధులు ఆలోచనలకు పదను పెట్టినట్లు అవుతుందని కొత్త స్టార్టప్స్‌కు పునాదిగా మారుతుందని వారు అభిప్రాయపడ్డారు.ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లర్నింగ్ వంటి ఆధునిక కోర్సుతో ఉద్యోగాలలో వేటు పడుతున్న



ఈ తరుణంలో విద్యార్థులు కొత్త ఆలోచనలతో ఉండకపోతే భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారుతుందని కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రాజ్‌కుమార్ తెలిపారు.ఈ వర్క్‌షాప్ ముగిసే సమయానికి విద్యార్థులలో ఉన్న ఆలోచనలను ఆచరణలో పెట్టి చివరిరోజు ఎక్స్‌పో నిర్వహిస్తామని వారు తెలిపారు.వర్క్‌షాపులో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు మోడల్స్ విజేతలకు బహుమతులు అందజేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డిఐవో సిఈఓ ఎన్.కార్తిక్, ఎన్.శ్రీకాంత్ వారి సిబ్బందితో పాటు కళాశాల యిన్నోవేషన్ సెల్ ఇంచార్జిలు డా.యన్.శ్రీనివాసరావు, డా.స్ఫూర్తి,డా.మెర్లిన్ లిండా,డా.సుధీర్‌రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.కె.అమిత్ బింధాజ్,అకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి శివ ప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, డా.జె,రవీంద్రబాబు,టిపిఒ యన్.సవిత,కోఆర్డినేటర్ జి.ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఉపాధి కావాలని దరఖాస్తు చేసుకుంటే పనికల్పిస్తాం : ఎంపీడీవో

*చంద్రుగొండ, మార్చి 26 - ప్రభాతవార్త:*
ఎవరైనా సరే పని కావాలని కూలీలు ధరఖాస్తు చేసుకుంటే ఉపాధి పనులు చూపించి ఉపాధి కల్పిస్తామని చంద్రుగొండ ఎంపీడీవో బయ్యారపు అశోక్ అన్నారు. మండలంలోని రావికంపాడు గ్రామంలో జరుగుతున్న పనులను మంగళవారం ఆయన సందర్శించారు. ఉపాధి కూలీల హాజరు పట్టికను పరిశీలించారు. మండలంలోని ఎంత మంది కూలీలకైనా ఉపాధి పనులు కల్పిస్తామని, వేసవికాలం కావడంతో ఎండతీవ్రత పెరగక ముందే పనులకు రావాలని అన్నారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో సుమారు 2 వేల మంది కూలీలు ఉపాధి పనులకు హాజరవుతున్నారని అన్నారు.



మండలంలో మట్టి రోడ్డు నిర్మాణం, చెరువకు కాలువల్లో పూడికతీత పనులు జరుగుతున్నాయని కూలీలకు రోజుకు కనీస వేతనంఅందించడం జరుగుతుందన్నారు. కూలీలు చేసిన పనులకు కొలతల ప్రకారం వేతనాలు చెల్లిస్తామన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి కిరణ్ పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## ఉప్పలయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన డిసిసిబి చైర్మన్



**ఐనవోలు, మార్చి26, ప్రభాతవార్త**
నందనం సొసైటీ డైరెక్టర్ బిర్రు పద్మ కుమారస్వామి,పంతిని మాజీ ఎంపీటీసీ ముంజ చేరాలుల మామయ్య బిర్రు ఉప్పలయ్య వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో సోమవారం అకాల మరణం చెందారు.సమాచారం అందుకున్న డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు మృతుడి పార్ధివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులుసొసైటీ డైరెక్టర్ పద్మ కుమారస్వామి,మాజీ ఎంపీటీసీ ముంజ చేరాలు,ప్రొఫెసర్ డాక్టర్ బిర్రు దేవేందర్,డాక్టర్ రామన్నలను పరామర్శించి ఓదార్చారు.మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సంతాపం తెలిపారు.పరామర్శలో సెర్ప్ సీసీ గోలి కొమురయ్య,నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు,ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బిర్రు మహేందర్,బొక్కల నారాయణ,మిద్దెపాక రవీందర్,చింత బాబు,బొమ్మినేని బుచ్చిరెడ్డి,మాజీ సర్పంచ్ ముత్యం దేవేంద్ర సంపత్,దుగ్యాల జ్యోతి మాధవరావు,మాజీ ప్రజాప్రతినిధులు,ప్రజా సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

## కష్టపడినవారికె మొదటి ప్రాధాన్యత

**ఆత్మకూరు, మార్చి, ప్రభాతవార్త**
కాంగ్రెస్ పార్టికి మొదటి నుంచి పనిచేసిన నాయకులకు,కార్యకర్తలకు పార్టి అవకాశాల్లో మొదటి ప్రాధాన్యత వుంటుందని పార్టి గెలుపు కోసం కష్టపడిన వారిని తప్పక గుర్తింపు వుంటుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు.మండలంలోని పలు గ్రామాలకు చెందిన బిజెపీ,బిఆర్‌ఎస్ పార్టిలకు సంబందించిన పలువురు కార్యకర్తలు మంగళవారం ఆత్మకూరులో ఉన్న జిఎస్‌ఆర్ గార్డెన్ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌పార్టిలో చేరారు.ఈ సందర్బంగా ప్రకాశ్‌రెడ్డి మాట్లాడూతూ,ప్రజాపాలనకు ఆకర్షితులై కాంగ్రెస్‌లోకి చెరుతున్నారని అవినితి అక్రమాల పార్టి బిఆర్‌ఎస్‌ను నియోజకవర్గంలో బొందపెడ్తమన్నారు.ఎవరైనా కాంగ్రెస్ కార్యకర్తల జోలికొస్తే తాటతీస్తామని ప్రకాశ్‌రెడ్డి హెచ్చరించారు. కార్యకర్తలకు అండగా వుంటు ఆర్ధిక సాయం చేస్తామని,అందరం కలిసి పనిచేసి నియోజకవర్గంకు రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు తెద్దామన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టి అధ్యక్షుడు రమేష్,కాంగ్రెస్ పార్టి నాయకులు ఏరుకొండ రవిందర్‌గౌడ్,రేవూరి రణధిర్‌రెడ్డి, మాజి సర్పంచ్ సామెల్,పరికిరాల వాసు,యూత్ నాయకులు ఒరిగంటి మధుకర్‌రెడ్డి,తదితరులు పాల్గోన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 26 - ప్రభాతవార్త:**
జిల్లాలో ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఐదవ రోజు భౌతికశాస్త్రం (ఫిజిక్స్) పరీక్ష మంగళవారం ప్రశాంతంగా జరిగిందని డీఈవో వెంకటేశ్వరచారీ తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులు 12,341 మందికి గాను 12,292 మంది విద్యార్థులు హాజరయ్యారు. 49 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. డీఈవో వెంకటేశ్వర చారీ నాలుగు కేంద్రాలు, ప్లైయింగ్ స్క్వాడ్ 19 పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని చెప్పారు. ప్రైవేట్ విద్యార్థులు 375 మందికిగాను 328 మంది విద్యార్థులు హాజరయ్యారు. 47 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.



# గోవింద నామస్మరణతో మారుమోగిన కొడవటంచ..

**మొదటి పేజీ తరువాయి :**

యధావిధిగా జరిగాయి. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు ఎడ్లబండ్లు, ప్రైవేటు వాహనాలలో భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఒంటె, ఏనుగు, గుర్రం, మేక తదితర ప్రభ బండ్లను అందంగా ముస్తాబు చేసి డప్పు చప్పుళ్ళు, కోలాటాలు, లంబాడి నృత్యాల నడుమ భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు మొక్కులు చెల్లించుకున్న అనంతరం జాతర ప్రాంగణంలో బంధు మిత్రులతో కలిసి స్వామి వారికి కోళ్ళను, మేకలను బలి ఇచ్చి విందు భోజనాలను ఆరగించారు. భక్తులు స్వామివారికి తలనీలాలు అర్పించి భక్తిభావాన్ని





చాటుకున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నలుమూలల నుండి, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాల నుండి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు. మంగళ వారం ఆలయ పూజారులు స్వామివారికి యధా విధిగా సేవా కార్యక్రమాలను నిర్వహించారు. జోగయ్యపల్లి కనుకుంట్ల దేవేందర్ ఇంటి నుండి వచ్చిన స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి డోలోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంల అత్యంత వైభవంగా కన్నుల పండుగ జరిగింది. లక్ష్మీనరసింహస్వామి తో పాటు అండాలమ్మ, గోదాదేవి ఉత్సవ విగ్రహాలను తొట్టెలో వేసి చప్పుడు చేస్తూ, ఆలయ పూజారుల మంత్రోచ్చారణ నడుమ డోలోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను ఏనుగు ఆకారం కలిగిన ప్రభ బండి పై అలంకరించి ఆలయ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. సింగరేణి ఆధ్వర్యంలో కౌట్స్ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు జాతరలో సేవలందించారు. జాతర ప్రాంగణంలో పిహెచ్‌సి వైధ్యాధికారిని హిమబిందు ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో రేగొండ, చిట్యాల, టేకుమట్ల, మొగుల్లపల్లి, ఘణపురం ఎస్సైలు, పోలీస్ సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ముల్కనురి బిక్షపతి, ఈవో శ్రీనివాస్ లు జాతరలో ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు ఒక లక్ష 74 వేల రూపాయలతో జాతర బైపాస్ దారిలో 20 కరెంటు పోల్స్ ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ ముల్కనురి బిక్షపతి జాతరలో భక్తులకు ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు సుమారు 30 వేల మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. స్వయంగా రెండు స్టాళ్లను ఏర్పాటు చేసి సంపత్ రావు పంపిణీ చేశారు. కొడవటంచ గ్రామంలో పారిశుధ్య వివారణ కార్యక్రమాలను గ్రామ స్పెషల్ ఆఫీసర్ మైథిలి, పంచాయితీ కార్యదర్శి అమూల్య పరిశీలించారు. జాతర కార్యక్రమాలలో ధర్మకర్తలు మల్లబోయిన శ్రీధర్, మూల ఓంకార్, దోబిలి కోటేశ్వరరావు, శ్రీపతి సుదర్శన్, సదిరం లక్ష్మి, ఇల్లి కళావతి రవి, పేరాల తిరుపతిరావు, పోలీసాని శ్రీనివాసరావు, సబ్బిడి సంజీవరెడ్డి, తూపురాణి బుచ్చమాచార్యులు, కూనాడి సుఖేందర్ రెడ్డి, ఆలయ సిబ్బంది రవి, శ్రావణ్, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# మానుకోట వైస్ చైర్మన్‌గా మార్నేని వెంకన్న ఏకగ్రీవం

**-సిపిఐ మినహా అన్నిపార్టీల మద్ధతుతో ప్రమాణస్వీకారం**

*మహబూబాబాద్,మార్చి26,ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశాల మేరకు రిటర్నింగ్ అధికారి అలివేలు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో పోలీస్ భారీ బందోబస్తు నడుమ వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. మహబూబాబాద్ మున్సిపాలిటి వైస్ చైర్మన్‌గా బిఆర్ఎస్ పార్టీకి చెందిన మార్నేని వెంకన్నను 1వ వార్డు అభ్యర్ధి వెన్నం లక్ష్మారెడ్డి ప్రతిపాదించగా 29వ వార్డు కౌన్సిలర్ సూర్నపు సోమయ్య బలపర్చారు. మొత్తం సభ్యులు 36మంది ఉండగా అందులో ఒకరు గతంలో మృతిచెందగా బిఆర్ఎస్ నుండి ఒకరు, సిపిఐ నుండి ఇద్దరు కౌన్సిలర్లు హాజరుకాకపోవడంతో మిగిలిన 32మంది కౌన్సిలర్లు ఉండగా ఎంపి ఒక ఓటు, ఎమ్మెల్సీ ఒక ఓటుతో కలిపి మొత్తం 34ఓట్లు రాగా ప్రతి ఒక్కరు మార్నేని వెంకన్నకు చెతులు పైకి ఎత్తి మద్ధతు తెలిపారు. ఎన్నిక





అనంతరం మార్నేని వెంకన్నతో ప్రమాణస్వీకారం చేయించి ధృవపత్రం అందజేశారు. కాగా మద్ధతు తెలిపిన వారిలో బిఆర్ఎస్ నుండి 20మంది కౌన్సిలర్లు, కాంగ్రెస్ నుండి 10, సిపియం నుండి 2, ఇండిపెండెంట్‌లు 2 మొత్తం 34మంది ఉన్నారు. ఈ సందర్భంగా నూతన వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న మాట్లాడుతూ అన్ని పార్టీల నాయకులు నాకు మద్ధతు తెలిపనందున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. కుల,మతాలకు అతీతంగా అందరిని కలుపుకొనిపోయి మహబూబాబాద్ మున్సిపాలిటి అభివృద్ధితో తనవంతు కృషిచేస్తానన్నారు. ఈ ఎన్నికలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, మేనేజర్, జిల్లా సమాచార పౌరసంబందాల శాఖ అధికారి రాజేంద్రప్రసాద్, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎండబారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి

**-జిల్లా వైద్యాధికారి కళావతిబాయి**

*మహబూబాబాద్,మార్చి26,ప్రభాతవార్త*

రాష్ట్రంలో ఎండతీవ్రత రోజురోజుకు పెరుగుతున్నందున ప్రజలు ఎండబారిన పడకుండా సరైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి బి.కళావతిబాయి మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవికాలంలో వడదెబ్బకు గురైనప్పుడు శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పెరుగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండిపోవడం, శరీరంలో నీటిశాతం కోల్పోవడం, పాక్షిక లేదా పూర్తిగా అపస్మారకస్థితిలో వెళ్లడం తదితర లక్షణాలు కనిపిస్తాయన్నారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడ ప్రదేశానికి చేర్చి శరీరాన్ని చల్లటి నీటితో ముంచిన గుడ్డతో తుడిచి, వారికి ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజు, ఓఆర్ఎస్ ద్రవణాన్ని త్రాగించాలన్నారు. సత్వర చర్యల కొరకు 108అత్యవసర సేవలను సంప్రదించి దగ్గరల్లోని ఆసుపత్రికి తరలించాలన్నారు.

జాగ్రత్తలు: వడదెబ్బ తగలకుండా ఎండ తీవ్రత ఉన్నప్పుడు బటయ తిరుగడం చేయరాదని తప్పనిసరి పరిస్థితుల్లో ఎండలోకి వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపి, తెల్లని రుమాలు తప్పక ధరించాలన్నారు. నీరు, ఇతర



ద్రవపదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఇంటి వద్ద ఉండే పిల్లలు, 60సంవత్సరాల పైబడిన వారు అనారోగ్యంతో బాధపడేవారు తరుచుగా మంచినీరు తీసుకోవాలన్నారు. నోరు ఎండుకపోవడం, దాహం వేయడం వంటి లక్షణాలు ఉంటే దగ్గర్లోని ఆశా కార్య కర్తలను సంప్రదించాలన్నారు. బయట పనికి వెళ్లేవారు ఉదయం 12గంటల లోపు, సాయంత్రం 4గంటల తర్వాత పనిచేసుకోవాలని మద్యాహ్నా సమయంలో విశ్రాంతి తీసుకోవాలన్నారు. ప్రతి ఆరోగ్యకేంద్రం, ఉపకేంద్రం, ఆశాకార్యకర్త, అంగన్వాడి కేంద్రాల వద్ద ఉచితంగా ఓఆర్ఎస్ పాకెట్‌లు అందుబాటులో ఉన్నాయని అవసరం ఉన్న వారు ఉపయోగించు కోవాలన్నారు. అంతే గాకుండా వేసవికాలంలో వచ్చే వ్యాదులపై పర్యవేక్షణకు జిల్లాస్థాయిలో, ప్రతి మండల కేంద్రాల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



# పార్టీలో గ్రూపులను ప్రొత్సహిస్తే సహించేది లేదు

*గూడూరు,మార్చి26,ప్రభాతవార్త*



పార్టీలో గ్రూపులను ప్రొత్సహించేవారు ఎంతటివారినైనా సహించేది లేదని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. గూడూరులో మంగళవారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి నాయకత్వంలో నాయకులు కలసి పనిచేస్తున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించినట్లుగానే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఎంపి అభ్యర్ధి బలరాంనాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు పార్టీ శ్రేణులు కృషిచేయాలన్నారు. వర్గాల పేరుతో ఎవరు ప్రయత్నించినా వారే ఇబ్బందులకు గురవుతారన్నారు. ప్రతిపక్ష పార్టీలో వారు కాంగ్రెస్‌లో చేరాలనుకుంటే స్థానిక నాయకుల అభిప్రాయం మేరకే చేర్చుకోవడం జరుగుతుందన్నారు. తన గెలుపులో కృషిచేసిన కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటానన్నారు. ఈ సమావేశంలో రమేష్‌చంద్రారెడ్డి, ప్రదీప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు చిట్టి వెంకటేశ్వర్లు, బీరం శ్రీపాల్‌రెడ్డి, బొల్లికొండ మధు, వాంకుడోతు కొమ్మాలు, రమణారెడ్డి, శివరాత్రి సంపత్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని దుబ్బగూడెంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన 150మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# రూ.27.81లక్షల ఆస్తిపన్ను చెల్లించిన ఆర్‌టీసీ అధికారులు

*వరంగల్ కార్పోరేషన్, మార్చి 26 ప్రభాతవార్త :*



బల్దియాకు బకాయిపడి ఉన్న ఆర్‌టీసీ హన్మకొండ డిపోకు చెందిన ఆస్తి పన్ను రూ.27లక్షల 81వేల చెక్కును బల్దియా డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్‌కు డిపో మేనేజర్ మంగళవారం ఆర్‌టీసీ కార్యాలయంలో అందచేశారు. ఈసందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలోని గృహ యజమానులు, ప్రభుత్వ అధికారులు వారి ఆస్తిపన్నును ఈనెల 31లోపు చెల్లించి 90శాతం వడ్డీపై రిబేట్ పొందవచ్చని, ఈ అవకాశాన్ని కేవలం ఐదురోజులు మాత్రమే ఉన్నందున ప్రతీ ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో డిపో మేనేజర్ మోహన్‌రావు, రెవెన్యూ అధికారి యూసుఫోద్దీన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

# నీటి లీకేజీలు అరికట్టడానికి చర్యలు చేపట్టాలి

**-బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే**

*వరంగల్ కార్పోరేషన్, మార్చి 26 ప్రభాతవార్త :*

నీటి లీకేజీలు అరికట్టడానికి చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రధాన కార్యాలయంలో వేసవిలోనీటి ఎద్దడి ఎదుర్కోవడానికి చేపట్టాల్సిన చర్యలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కమిషనర్ పాల్గొని తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చివరి ప్రాంతం వరకు నీటిసరఫరా జరగాలని, ట్రయల్ అండ్ ఎర్రర్‌లో భాగంగా సమస్య పరిష్కరించాలని, కొత్తప్రాంతాల్లో నీటిసరఫరాకు వాల్వ్‌ల భిగింపు జరగాలని అన్నారు. లీకేజీలు ఏర్పడడానికి కారనాలు ఏమిటని అడుగగా అందుకు అధికారులు బదులిస్తూ నీటి ఒత్తిడితోపాటు పాతలైన్లు, వివిధ అవసరాలకోసం రోడ్‌లు తవ్వడం వల్ల ప్రధానంగా ఏర్పడుతున్నాయని తెలిపారు. నీటి సరఫరాలో అవాంతరాలు ఏర్పడితే ముందస్తుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలని కమిషనర్ అన్నారు. బల్దియా వ్యాప్తంగా హన్మకొండ పరిధిలో 25, వరంగల్ పరిధిలో 25ప్రాంతాల్లోని ముఖ్య కూడళ్లలో 50చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. డివిజన్‌ల వారిగా తయారు చేసిన మైక్రో ప్లాన్‌పై కమిషనర్ సమీక్ష నిర్వహించారు. బల్దియా వ్యాప్తంగా 66డివిజన్‌లలో నీటిసరఫరా పరంగా సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, చేతిపంపులు, బోర్ల మరమ్మతులకు సాంకేతిక పరిజ్ఞానం ఉన్నవారిచే కొనసాగాలని, నగర వ్యాప్తంగా నీటి సరఫరా సమస్యగల ప్రాంతాలలో నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రత్యామ్నాయంగా ట్రాక్టర్ల ద్వారానీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఈఈలు బిఎల్ శ్రీనివాసరావు, రాజయ్య, సంజయ్ కుమార్, శ్రీనివాస్, డీఈలు సారంగం, రవికుమార్, రవికిరణ్, రంగారావు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

*మొదటి పేజి తరువాయి :*

ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళ వారం కలెక్టరేట్ వీడియయో కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత అధికారులతో కలిసి ఎన్ఐసీ వారు రూపొందించిన సాఫ్ట్‌వేర్ వినియోగిస్తూ ఆన్‌లైన్ పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 106 వరంగల్ తూర్పు, 107వర్ధన్నపేట, 103 నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గాలకు 809 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన మొత్తం 4338 మందిని మొదటి విడత ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందని, అందులో 1072 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1082 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 2,184 మంది ఇతర పోలింగ్ అధికారులు ఉన్నారని, ప్రతీ టీమ్‌లో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక అసిస్టెంట్ ప్రిసైడంగ్ అధికారి, ఇద్దరు అదనపు పోలింగ్ ఆఫీసర్లు ఉంటారని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాల ప్రకారం 25శాతం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. ర్యాండమైజేషన్ ద్వారా నియమించిన వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో అడిషనల్ డీఈఓ, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, ఎన్ఐసీ అధికారి అప్పిరెడ్డి పాల్గొన్నారు.



# రక్తదానం చేయడం సామాజిక సేవా కార్యక్రమం

**-కేయూ వీసీ ఆచార్య రమేష్**

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 26 ప్రభాతవార్త :*

రక్తదానం చేయడం ఒక సామాజిక సేవా కార్యక్రమంగా భావించి రక్తదానానికి యువతీ యువ కులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కేయూ వీసీ ఆచార్య ప్రొఫెసర్ తాటికొండ రమేష్ అన్నారు. యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి తాటికొండ రమేష్ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరం ప్రారంభించారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లను అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం ఒక సామాజిక సేవా కార్యక్రమంగా భావించి రక్తదానానికి యువతీ యువకులు స్వచ్ఛ ందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి తలసీమియా బాధితులను ఆదుకోవాలని పిలుపు నిచ్చారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ రక్తదానంతో ఆపదలో ఉన్నవారికి పునర్జన్మ ఇవ్వవచ్చునన్నారు. ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేయడం గొప్ప విషయం అన్నారు. శిబిరంలో ముగ్గురు కళాశాల అధ్యాపకులు డాక్టర్ అంజన్‌రావు, డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ సంజీవతోపాటు 80మంది విద్యార్థిని విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొ.ఈసం నారాయణ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్‌పుల్లా రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ చందులాల్, డాక్టర్ శ్రీనివాస్, కళాశాల పీఆర్వో డాక్టర్ ఆదిరెడ్డి పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే నాయినిని కలిసిన ఐఆర్ఎస్ మంద అపూర్వ

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 26 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్శిటీ అర్థశాస్త్ర ఆచార్యులు మంద అశోక్‌కుమార్ కుమార్తె మహారాష్ట్ర ఐఆర్ఎస్ అధికారిణి మంద అపూర్వ మంగళవారం మర్యాదపూర్వకంగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని కలిసారు. ఈసందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మంద అపూర్వకు అభినందనలు తెలియచేశారు. హన్మకొండలోని ఎక్సైజ్ కాలనీకి చెందిన మంద అపూర్వ ఐఆర్ఎస్‌గా ఉద్యోగం సాధించడం ఈ ప్రాంతానికి గర్వకారణం అని నాయిని రాజేందర్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో ఆచార్య మంద అశోక్‌కుమార్, మంద అభినవ్ పాల్గొన్నారు.



## రావు పద్మను కలిసిన అరూరి రమేష్

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

బిజెపి పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా బిజెపి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు రావు అమరేందర్‌రెడ్డి, పుట్టిన రోజు సందర్భంగా వారికి ఆరూరి రమేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.






## తాడ్వాయి, గోవిందరావుపేట లో ఎక్సైజ్ దాడులు

**స్టేట్, డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడులు**

*ములుగు, మార్చి 26, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా తాడ్వాయి, గోవిందరావుపేట మండలాల్లో ములుగు ఎక్సైజ్ సి.ఐ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో స్టేట్ టాస్క్ ఫోర్స్ హైదరాబాద్, ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం, వరంగల్, డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్, భూపాలపల్లి మరియు ములుగు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది కలిసి గుడుంబా తయారీ కేంద్రాలపై మంగళవారం దాడులు జరిపారు. తాడ్వాయి మండలంలోని నార్లాపూర్ గ్రామంలో, గోవిందరావుపేట మండలంలోని రాంనగర్, పాపయ్యపల్లె, బాలాజీ నగర్ గ్రామాల్లో 500 గ్రా. డ్రై ఈస్ట్ పౌడర్‌ను స్వాధీనం చేసుకొని 2000 లీ. పులియబెట్టిన బెల్లం పానకం ధ్వంసం చేసి ఏడుగురు వ్యక్తులపై



కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటు సారాయి తయారు చేసిన, రవాణ చేసిన అమ్మిన చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ దాడుల్లో ములుగు ఎక్సైజ్ సి.ఐ ఎం. సుధీర్ కుమార్, డిటిఆర్ సి.ఐ ఎస్. రాజ సమ్మయ్య, ఎస్‌టిఎఫ్ సి.ఐ బిక్షారెడ్డి, ములుగు ఎక్సైజ్ ఎస్.ఐ లింగయ్య గౌడ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై రజిత, ఎస్‌టిఎఫ్ ఎస్సై బాలరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణదారులు నిబంధనలు పాటించండి

**-బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే**

*వరంగల్ కార్పోరేషన్, మార్చి 26 ప్రభాతవార్త :*

భవన నిర్మాణదారులు నిబంధనలు పాటించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే అన్నారు. భవన నిర్మాణదారులు అనుమతుల జారీకోసం దరఖాస్తులు చేసిన నేపథ్యంలో వాస్తవికతను మంగళవారం కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నగర పరిధిలోని ఆకుతోట కన్వెన్షన్‌హాల్ ప్రాంతం ఉర్సుగుట్ట సమీపంలో, వాల్‌మార్ట్ సమీపంలో, ఓల్డ్‌బీట్ బజార్ ప్రాంతాల్లో పర్యటించి భవనాలు నిర్మించే స్థలా లను పరిశీలించారు. నిబంధనలు పాటించిన నిర్మాణాలకు మాత్రమే అను మతులు జారీ చేస్తామని, మున్సిపల్ చట్టం-2019ప్రకారం ఎలాంటి డివి యేషన్ లేకుండా నిర్మాణాలు చేపట్టాలని ఈసందర్భంగా కమిషనర్ తెలి పారు. కార్యక్రమంలో సిటిప్లానర్ వెంకన్న, బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్ రాజేష్, టీపీఓలు సుష్మ, బషీర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.



# జనగామ వార్త



## గ్రూప్స్ పోటీపరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ టౌన్, మార్చి26 ప్రభాతవార్త :**
గ్రూప్-1, 2, 3, 4 ఎస్ఎస్‌సి, ఆర్ఆర్‌బి, ఎస్ఐ, కానిస్టేబుల్ తదితర కేంద్ర, రాష్ట్ర స్థాయి ఉద్యోగాలకోసం టీఎస్ఎస్‌సీ స్టడీ సర్కిల్‌లో ఫౌండేషన్ కోర్సు ద్వారా మూడునెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి దయానందరాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 28వరకు స్థానిక టీఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో స్పాట్ అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందన్నారు. అభ్యర్థులకు డిగ్రీలో వచ్చిన మార్కులు మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఎంపికైన అభ్యర్థులకు రెసిడెన్షియల్‌తో కూడిన శిక్షణ ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 9848503644 / 7093597488 నంబర్లను సంప్రదించాలన్నారు. డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు తమ కుల, ఆదాయం, పదవతరగతి, డిగ్రీ సర్టిఫికెట్లతోపాటు ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో స్పాట్ అడ్మిషన్లకు రావాలని పేర్కొన్నారు.

## 28న శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి హుండీ లెక్కింపు

**చిల్పూర్, మార్చి26 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలకేంద్రంలో ప్రసిద్దిగాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ఆలయం హుండీలను ఈనెల 28 గురువారం రోజున ఉదయం 10.30గంటలకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ పర్యవేక్షకుల పర్యవేక్షణలో లెక్కించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి బి.లక్ష్మీప్రసన్న ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, సభ్యులు అర్చకులు బి.రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులతో కలిసి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవరన కాంగ్రెస్‌పార్టీ సేవాదళ్ ఇన్‌చార్జిగా అశోక్




**రఘునాథపల్లి, మార్చి26 ప్రభాతవార్త :**
మండలంలోని జాఫర్‌గూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కర్రె అశోక్ ను స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ ఇన్‌చార్జిగా నియమిస్తు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత ఉపేందర్, జనగాం జిల్లా అధ్యక్షులు సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన వివరిస్తూ పార్టీని మరింత బలం చేస్తనని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు పథకాలను అమలుచేసిన ఘనత రేవంత్‌రెడ్డికే దక్కిందని ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ ఇన్‌చార్జి, మండల అధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేశారు.

## బీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా గంధం

**కొత్తగూడెం, మార్చి 26 - ప్రభాతవార్త:**
బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొత్తగూడెం పట్టణం గాజులరాజం బస్తీకి చెందిన సీనియర్ నాయకులు గంధం మల్లికార్జునరావు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మందా ప్రభాకర్ నియమించారు.తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కో ఆర్డినేటర్ మాతాపురం బాలన్న, రాష్ట్ర అధ్యక్షుడు మందా ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికలకు మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు సిబ్బంది ఎంపిక ప్రక్రియ ర్యాండమైజేషన్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మంగళవారం చేపట్టారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్ లతో కలిసి పీఓలు, ఏపీఓలు, ఇతర పోలింగ్ అధికారులను పోలింగ్ కేంద్రాలకు తగినట్లుగా గుర్తిస్తూ అదనంగా రిజర్వ్‌లో సిబ్బంది కేటాయింపులు చేపట్టారు. ఈ ప్రక్రియలో మొత్తం 2,945మంది సిబ్బందిని తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీవో ఇస్మాయిల్, డీఐఓఎస్‌పీసీ జాయింట్ డైరెక్టర్ రాంప్రసాద్, ఈడీఎం దుర్గారావు, ఏఓ రవీందర్, ఎన్నికల సెక్షన్ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





## మానవత్వం చాటుకున్న గ్రామస్తులు



**పాలకుర్తి, మార్చి26 ప్రభాతవార్త :**
పాలకుర్తి మండలకేంద్రం బమ్మెర గ్రామానికిచెందిన పసుల శ్యామల భర్త రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. వీరికి కుమార్తె జాన్విక(4), కుమారుడు శివ (11నెలలు) ఉన్నారు. కాగా, వీరి కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయ స్థితిలో ఉదన్న విషయాన్ని తెలుసుకున్న పోలీస్ కానిస్టేబుల్ పెంతల అశోక్ మానవతా దృక్పథంతో ఆలోచించి గ్రామంలోని వాట్సప్ గ్రూప్‌లలో ఈ విషయమై తెలియచేశారు. దీంతో గ్రూప్‌లలోని సభ్యులు ఎవరికి తోచిన సహాయం వారు అందించారు. అందరు కలిసి అందించిన రూ.40,131లను జాన్విక పేరుమీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించి వారి కుటుంబానికి ఎల్ఐసీ ఫిక్స్ డిపాజిట్ బాండ్ పేపర్‌ను గ్రామస్తుల సమక్షంలో కుటుంబ సభ్యులకు శోక్ అందచేశారు. అనంతరం పోలీస్‌కానిస్టేబుల్ అశోక్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సహాయం అందించిన వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. కాగా, ఇలాంటి సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న పోలీస్‌కానిస్టేబుల్ పెంతల అశోక్‌ను గ్రామస్తులు అభినందించారు. ఈకార్యక్రమంలో దార శంకరయ్య, దేవసాని నరేష్, మారం రవికుమార్, జోగు గోపి, చినూరి సోమయ్య, కళ్లెం నరసింహులు, జున్ను సంపత్, బోయిని యాకయ్య, జంపాల అనిల్, మేడిద ప్రశాంత్, దొంతరబోయిన ఉప్పలయ్య, ఎల్లస్వామి, దేవసాని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ఓబీసీ అధ్యక్షులుగా బండ రమేష్‌కుమార్

**లింగాలఘణపురం, మార్చి26 ప్రభాతవార్త :**
లింగాలఘణపురం మండల ఓబీసీ అధ్యక్షులుగా బండ రమేష్‌కుమార్ నియామకమైనట్లు మండల నాయకులు తెలిపారు. ఈసందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర మంగళవారం లింగాలఘణపురం మండల ఓబీసీ అధ్యక్షులుగా బండ రమేష్‌కుమార్‌ను నియమిస్తు నియామక పత్రాన్ని మండల నాయకుల సమక్షంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్‌రెడ్డి, యూత్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి, జిల్లా ఓబీసీ అధ్యక్షులు లొక్కుంట్ల ప్రవీణ్, లింగాలఘణపురం మండల ఇన్‌చార్జి బూడిద సదానందం, సీనియర్ నాయకులు బిట్ల బాబు, నీలం మోహన్, దామెర నాగరాజు, జీడికల్ దేవస్థానం చైర్మన్ మూర్తి, మాజీ సర్పంచ్ విజయమనోహర్, కుందారం ఎంపీటీసీ రజిత ఉపేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్, యూత్ అధ్యక్షులు చిటకోరు సంపత్, మండల మహిళ అధ్యక్షులు శ్రీలతరెడ్డి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరాయి రాజు, గ్రామశాఖ అధ్యక్షులు బత్తిని అశోక్, రాజారవీందర్‌రెడ్డి, దీకొండ రాజు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌కు భారీ షాక్ ఇచ్చిన సంగెం మండల ఎంపీపీ

### 500 మంది బిఆర్ఎస్ కార్యకర్తలతో కాంగ్రెస్‌లోకి



**సంగెం,మార్చి26, ప్రభాతవార్త:-**
వరంగల్ జిల్లాలోని, పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి దెబ్బమీద దెబ్బ తగులుతుంది. 10 సంవత్సరాల పాటు నియోజకవర్గంలో పట్ట పగ్గాలు లేకుండా ఏక చత్రాదిపత్యం వహించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ముచ్చెమటలు పుట్టిస్తున్నారు. ఆయన నమ్ముకున్న ముఖ్య అనుచరులలో భాగంగా సంగెం మండల ఎంపీపీ కందకట్ల నరహరి చల్లా దంపతలకు వీరు ఎంతో అత్యంత ప్రీతికరమైన ముఖ్యులు వీరికి చల్లా ధర్మారెడ్డి అండా దండుగా ఉండేది. వీరు సంగెం మండలంలో ఏక చత్రాదిపత్యం వహిస్తుకూడా సంగెం మండలానికి మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి ద్వారా అత్యంత నిధులను మంజూరు చేయించి పనులను గావించారు. సంగెం మండల ప్రజలతో వీరికి మంచి సన్నిహిత్యము ఉంది. ఈ నేపధ్యంతోనే మండల ప్రజల, ఎంపీపీ అనుచర వర్గం పార్టీ కార్యాకర్తల నాయకుల కోరిక మేరకు మంగళవారం రోజున సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొల్లేటి మాధవ రెడ్డి ఆధ్వర్యంలో ఐదు వందల మంది పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశం రెడ్డి నివాసానికి వెళ్ళి ఆయన సమక్షములో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. దీనితో ఎమ్మెల్యే ఎంపీపీ దంపతలకు కండువ కప్పి వారిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటు సంగెం గ్రామ ఎంపీటీసీ మెట్టుపల్లి సమ్మయ్య, నల్లబెల్లి గ్రామ ఎంపీటీసీ కట్ల సుమలత, మాజీ సర్పంచ్‌లు కావటి వెంకటయ్య, మాదినేని రాంరెడ్డి, పత్తిపాక రమేష్, రాయపురం మల్లికాంభ, రౌతు నాగయ్య, మాజీ ఎంపీపీ కాగితాల జయలక్ష్మి, మండల బిఆర్ఎస్ నాయకులు జగన్నాధచారి, ఆర్.నాగయ్య, ఎన్.వీరాస్వామి, బి.మోగిలి, ఆర్.యుగేందర్, డి. స్వామి, ములుకుంట్ల మోహన్, ములుకుంట్ల కోటేశ్వర్, కే. రాజు యాదవ్, జి.సాంబయ్య, ఆర్.రమేష్ వీరితో పాటు ఉప సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు సమారు 500 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంగడివేలం తేదీ ఖరారు

**తరిగొప్పుల, మార్చి26 ప్రభాతవార్త :**
తరిగొప్పుల గ్రామపంచాయతీకి సంబంధించిన తైబజారు అంగడి 2023-24సంవత్సరానికి చెందిన వేలం ఈనెల 31తేదీ వరకు ముగుస్తుందని పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మీ మంగళవారం తెలిపారు. 2024-25సంవత్సరానికి బహిరంగ వేలానికి సంబంధించిన పాట ఈనెల 28 గురువారం ఉదయం 11గంటలకు వేయబడునని కార్యదర్శి తెలిపారు. గ్రామ ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి

**జూలూరుపాడు, ప్రభాతవార్త:**
మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న పోలింగ్ బూత్‌లను మంగళవారం ఖమ్మం పార్లమెంట్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సత్యప్రసాద్ పరిశీలించారు. పోలింగ్ బూత్‌లకు సంబంధించి విద్యుత్ సౌకర్యం, వాష్ రూమ్‌లు, ప్రహరీగోడలు, మంచినీటి ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవికాలం అయినందున ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఎంపీవో తులసీరాం, పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

# కొమ్మాల లక్ష్మినర్సింహస్వామి జాతరకు భారీగా తరళిన ప్రభబండ్లు

**-కాంగ్రెస్ పార్టీ ప్రభబండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి**

**-బిఆర్ఎస్ పార్టీ ప్రభబండ్లను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది**

**-రవాణా సౌకర్యానికి ఐదు గంటల అంతరాయం**

*దుగ్గొండి, మార్చి 26, (ప్రభాతవార్త)*





గీసుగొండ మండలం కొమ్మాల లక్ష్మినర్సింహస్వామి జాతరకు కాంగ్రెస్ పార్టీ ప్రభబండ్లను మండలంలోని గిర్నిబావిలో మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి టెంకాయను కొట్టి ప్రభబండ్లను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరెడ్డికి మాజీ కేంద్రమంత్రి బలరామ్‌నాయక్‌లకు గజమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సు:ఖ సంతోషాలతో ఉండాలన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా ప్రభబండ్లతో కొమ్మాల జాతరకు తరళివెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, చెన్నూరి కిరణ్‌రెడ్డి, పాల్లాయి శ్రీనివాస్, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, గుడిపెల్లి దర్మారెడ్డి, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, వేములపల్లి ఇంద్రదేవ్, సౌదారపు బాలయ్య, ఒలిగె నర్సింగరావు, బొనగాని ఆగయ్య, జయరామ్‌నాయక్, పొన్నం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గిర్నిబావిలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభబండ్లను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కొబ్బరికాయను కొట్టి ప్రభబండ్లను ప్రారంభించారు. ప్రతి సంవత్సరం కొమ్మాల లక్ష్మినర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుపుకోవాలన్నారు. మండల ప్రజలు సు:ఖశాంతులతో ఉండాలన్నారు. ప్రభ బండ్లతో డప్పు చప్పుళ్లతో కోలాటాలతో నృత్యాలతో తరళివెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, ఊరటి రవి, పొన్నం మొగిళి, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, బీరం ప్రభాకర్‌రెడ్డి, మోడెం విద్యాసాగర్, తుమ్మలపల్లి మహేందర్, బండి జగన్నాథం, ముదురుకోల కృష్ణ, జంగిలి రవి, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, మొగ్గం మహేందర్, గుండెకారి రంగారావు, మొగ్గం మహేందర్ తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని గిర్నిబావిలో ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో ప్రభబండ్లను గీసుగొండ మండలం కొమ్మాల లక్ష్మినర్సింహస్వామి బ్రహ్మోత్సవాలకు ప్రభబండ్లతో డప్పు చప్పుళ్లతో, కోలాటాలతో నృత్యాలతో తరళివెళ్లారు. ఈ కార్యక్రమంలో రాజాసాహెబ్, కుసుంబ బాబురావు, భాస్కర్, గీసపాక కొమురయ్య తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గిర్నిబావిలో వివిధ గ్రామాల నుండి ప్రభబండ్లతో తరళిరావడంతో గిర్నిబావి కూడలిలో నాలుగు గంటలు రవాణా సౌకర్యానికి అంతరాయం కలిగింది. ఐదు కిలో మీటర్ల దూరం వరకు వాహనాలు బస్సులు, ద్విచక్ర వాహనదారులు, జీబులు, ఆటోలకు అంతరాయం కలిగింది. ప్రయాణికులు అనేక



ఇబ్బందులు పడ్డారు. వరంగల్ డీసీపీ రవీందర్, నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ పోలీస్ సిబ్బందితో ప్రభ బండ్లను తరళించి రవాణా సౌకర్యంకు అంతరాయం కలగకుండా ఎక్కడి వాహనాలు అక్కడ తరళింపచేసి ట్రాఫిక్ జామ్‌తో బీఈడీ పరీక్షలు రాసే విద్యార్థులు ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కొని రెండు కిలో మీటర్లు కాలినడకన నడిచి వెళ్లారు. కాగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గిర్నిబావిలో కొమ్మాల లక్ష్మినర్సింహస్వామి జాతరకు ప్రభబండ్లతో తరళివెళ్లారు. డప్పు చప్పుళ్లతో కోలాటాలతో నృత్యాలతో వెళ్లారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు డా. రాణాప్రతాప్, జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, నియోజకవర్గ కన్వీనర్ ఒడ్డెపెల్లి నర్సింహస్వామి, ఉపాధ్యక్షులు కంబంపాటి పుల్లారావు, రేసు శ్రీనివాస్, నేదూరి రాజేందర్, వేణుగోపాల్‌రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## రియల్ ఎస్టేట్ ముఠాలకు అడ్డాగా మారిన రెవెన్యూ కార్యాలయం

*నర్సంపేట, మార్చి 26, (ప్రభాతవార్త)*




నర్సంపేట పట్టణంలోని కాకతీయ నగర్ శివారులోని సర్వే నెంబర్ 601/2 అసైన్డ్ చేసిన భూమిని ప్రభుత్వం పిఓటి ఆక్ట్ చట్టం ప్రకారం స్వాధీనం చేసు కోవాలని సిపిఎం నర్సంపేట పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ డిమాండ్ చేశారు. మంగళవారం నర్సంపేట తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం రెవెన్యూ ఇన్స్పెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ అసైన్డ్ భూమినీ రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం వాడుకుంటున్న అసైన్డ్ దారుడు నుండి భూమిని రెవెన్యూ అధికారులు తిరిగి తీసుకోవాలి అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నర్సంపేట రెవెన్యూ అధికారుల కనుసన్నల్లో దర్జాగా ప్రభుత్వ భూములు ఆక్రమణలో చెలరేగిపోయిన భూకబ్జాదారులు. ఈ ప్రభుత్వంలో కూడా అధికారులు ఇదే సహకారంతో నేటికీ ఆ కబ్జాదారులు పద్ధతిని కొనసాగిస్తున్నారు. భూకబ్జాదారుల పక్షాన నర్సంపేట రెవెన్యూ అధికారులు పనిచేస్తూ ప్రభుత్వ భూములను గాలికి వదిలేస్తున్నారని ఇది ఎంతలా అంటే రియల్ ఎస్టేట్ వ్యాపార ముఠాలకు అడ్డాలుగా రెవెన్యూ కార్యాలయాని చేసుకొని మరి కబ్జాలకు పాల్పడుతున్నారు. ఈ భూకబ్జా దారుల ఆగడాలను అడ్డుకట్ట వేసేది ఎవరు లేక ప్రభుత్వ భూములను తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎటువంటి అనుమతులు లేకుండా అమాయక ప్రజలకు ఎక్కువ ధరకు అమ్ముకాలు చేస్తూ కోట్లు సంపాదించుకుంటున్నార్నారు. 601/2 అసైన్డ్ భూమిని ఇప్పటికి అనేక సార్లు అమ్మకానికి పెడుతుంటే సిపిఎం పార్టీగా అడ్డుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, కల్కోటి అనిల్, ఎండి ఫరీదా, వర్ధంతి విజయ, బిట్ల స్వప్న, ఉదయగిరి నాగమణి, బి లక్ష్మి, యకలక్ష్మి, కొండి మల్లయ్య, నాగరాజు, ఐటిపాముల వెంకన్న, తోటకూరి రజిత తదితరులు పాల్గొన్నారు.

## గీత వృత్తి రక్షణకై గౌడ జాతి ఏకం కావాలి

**-మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ పిలుపు**

*నర్సంపేట, మార్చి 26, (ప్రభాతవార్త)*

గౌడ సంఘాలన్నీ గీత వృత్తి రక్షణకై ఏకం ఐనప్పుడు సమస్యలు పరిష్కారం అవుతాయని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణంలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పాలకులు తమ ఓట్ల కోసం ఎక్స్‌గ్రేషియా. ప్రమాద భీమా, సేఫ్టీ మోకులు, మోపెడ్లు ఇస్తామని వాగ్దానాలు చేసి గద్దెనెక్కాక మరిచి పోతున్నారన్నారు. రెక్కాడితే డొక్కాడని గీత కార్మికుల తల రాత పాలకుల నిర్లక్ష్యం కారణంగా మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలకు ప్రమాదకరమని తెలిసిన కుటుంబ జీవనం కొరకు కుల వృత్తి కార్మికులు నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనికి తోడు స్వార్థం కోసం గ్రామ, గ్రామాన, వీధి, వీధిలో బెల్ట్ షాపులను ప్రోత్సాహించడంతో గీత కార్మికుల పరిస్థితులు దుర్భరంగా మారాయన్నార. రాజకీయంగా అన్ని పార్టీలలో మన గౌడ కులస్తులు ఉన్నా, ఓట్లేసే యంత్రాలుగా ఉపయోగించుకుంటున్నారని, శాసించే స్థాయిలో అవకాశాలు కల్పించక అణచివేస్తున్నారని ఆరోపించారు. ఈ సమేవేశంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి నాంపల్లి వెంకట్ గౌడ్, మండల నాయకులు గంప రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## 25వ అయ్యప్ప జన్మదిన వేడుకలు

*నర్సంపేట, మార్చి 26, (ప్రభాతవార్త)*



నర్సంపేట పట్టణం యందు శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం వేదికలో అయ్యప్ప దేవాలయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో నర్సంపేట శ్రీశ్రీ ధర్మసస్ అయ్యప్ప 25వ జన్మదిన వేడుకలు ఏర్పాటు చేయగా పరి పూజలో దాతలు దంపతులుగా పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధాన అర్చకులు దేవిశ్ మిశ్రా గర్భగుడి యందు మూలవిరాట్టు స్వామివారిని అలంకరణ చేయగా పంచలోహ విగ్రహానికి పూజలు నిర్వహించి దాతల శిరస్సు పై స్వామివారిని అలంకరించగా శరణ కీర్తనలతో పదునెట్టాంబడి పీఠంపై స్వామివారిని ఆసన్నం చేయగా 18 కలశాలపై తాంత్రియ నైపుణ్యంతో 30 మంది దంపతులతో పూజలు నిర్వహించగా దాతలు దంపతులకి పట్టు శాలువా వస్త్రాలతో ఘనంగా సన్మానించగా 25వ జన్మదిన వేడుకలలో 25 కేజీల ఆవుపాల ప్రత్యేక కేకు కట్ చేస్తూ ఆలయ కమిటీ మరియు భక్తులు అధిక సంఖ్యలో ఆనందం వ్యక్తపరచగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ స్థల దాతలు అన్నదాతలు అభివృద్ధి ప్రదాతలను గుర్తు చేస్తూ ఫిబ్రవరి 2023లో పున: నిర్మాణం మొదలు కాగా భక్తులకి అన్ని సౌకర్యాలతో అపురూపంగా నిర్మించబడుతున్న ఆలయ నిర్మాణంలో భక్తులు తమ తమ బంధుమిత్ర కుటుంబ సమేతంగా దాతలుగా ఆలయ అభివృద్ధి లో పాల్గొనాలని కోరారు. మాదారపు చంద్రశేఖర్ గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య గుప్తా, దోమకుంట్ల సదానందం, వంగేటి గోవర్ధన్ గుప్తా, చింతల కమలాకర్ రెడ్డి, ఆకుల ప్రభాకర్, దొడ్డ వేణు, మల్యాల రాజు, ఆలయ అర్చకులు గురుస్వాములు, ఆలయ కమిటీ సభ్యులు, భజనగాన బృందం, పలు గ్రామాల నుండి నర్సంపేట భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొమ్మాల జాతరకు తరళిన ప్రభబండ్లు

*చెన్నారావుపేట, మార్చి 26, (ప్రభాతవార్త)*



కొమ్మాల లక్ష్మి నర్సింహ స్వామి జాతరకు మండలం నుండి రాజకీయ ప్రభబండ్లు పెద్ద ఎత్తున తరళివెళ్లాయి. గీసుగొండ మండలం కొమ్మాలలో లక్ష్మినర్సింహస్వామి జాతర ఎంతో ప్రత్యేకత ఉందని చెప్పవచ్చు. రాజకీయ ఆధిపత్యాన్ని ప్రదర్శించే ఈ జాతరకు ప్రభబండ్లే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఇందులో భాగంగానే అక్కలచెడ, లింగాపురం, చెన్నారావుపేట, ఈర్యతండా, ఖాదర్‌పేట తదితర గ్రామాల నుండి అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభబండ్లు తరళివెళ్లాయి. ఇందుకు కార్యకర్తలు, నాయకులు, ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్యగోపాల్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, తప్పెట రమేష్‌ల ఆధ్వర్యంలో ప్రభబండ్లు తరళివెళ్లాయి. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఫ్లెక్సీలు, పార్టీ జెండాలు రెప రెపలాడాయి. గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది కొమ్మాల జాతరకు అధికంగా తరళివెళ్లాయి. కాగా చెన్నారావుపేట గ్రామ శివారు ఈర్యతండా నుండి బిఆర్ఎస్ ప్రభబండి తరళివెళ్లింది.

జయశంకర్ వార్త

# కాంగ్రెస్‌లో చేరిన పలువురు నాయకులు

భూపాలపల్లి, మార్చి26, ప్రభాతవార్త

భూపాలపల్లి నియోజక వర్గ కేంద్రంలో మంగళవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో జిల్లా, రాష్ట్ర స్థాయికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏఐసిసి పరిశీలకులు సుజాలపాల్, ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో పెద్ద ఎత్తున చేరారు. భూపాలపల్లి జేఏసి చైర్మన్‌గా పని చేసిన ఉద్యమకారుడు పైడిపల్లి రమేష్, లారీ టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షులు చెరుకుతోట శ్రీరాములు, రాష్ట్ర నాయకులు ముద్దమల్ల భార్గవ్, రాంపూర్ సర్పంచ్ తాటి వెంకన్న, లారీ అసోసియేషన్ నాయకులు నూకల నర్సింహారెడ్డి, కాశింపల్లి గ్రామానికి చెందిన తాటి అశోక్, పట్టణ ఉపాధ్యక్షులు మంతెన రాజేశ్వర్, మాజీ ఉప సర్పంచ్ మంగళపల్లి శ్రీనివాస్, పోతుగల్లు మాజీ సర్పంచ్ రేణుకుంట్ల చందర్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు కండువా కప్పి ఆహ్వానించారు. ఓబీసీ జాతీయ నాయకులు కత్తి వెంకటస్వామి, పీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## కత్తి వెంకటస్వామిని సన్మానించిన సమ్మయ్య

భూపాలపల్లి రూరల్, మార్చి 26 ప్రభాతవార్త:



వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జీ, టీపీసీసీ అధికార ప్రతినిధి కత్తి వెంకటస్వామిగౌడ్‌ను టీసీ సంఘం భూపాలపల్లి ఇన్‌చార్జీ విజయగిరి సమ్మయ్య ఘనంగా సన్మానించారు. భూపాలపల్లి జిల్లా పర్యటనకు మొదటిసారి వచ్చిన ఆయన్ను మంజూర్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో ఇచ్చే నామినేటెడ్ పోస్టుల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

## పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి, మార్చి26, ప్రభాతవార్త



కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు అధ్యక్షతన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా ఏఐసిసి అధికార ప్రతినిధి సుజాతపాల్, ఏఐసిసి ఓబీసీ సెల్ కో ఆర్డినేటర్, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జీ కత్తి వెంకటస్వామి, స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, రాష్ట్ర నాయకులు కటంగూరి రాంనర్సింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడి ఆపరేట్ చేస్తున్న దర్యాప్తు సంస్థలు వాటిని వెంటనే ఆపివేయాలని ఎలక్షన్ కమీషన్ ఆదేశించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలని, కష్టపడ్డ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ చల్లూరి మదు, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

మొగుళ్ళపల్లి,మార్చి26,ప్రభాతవార్త :



మండలంలోని భారత రాష్ట్ర సమితి ముఖ్యనాయకులు మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపీపీయారా సుజాత సంజీవ రెడ్డి,వైస్ ఎంపీపీ పోలినేని రాజేశ్వరరావు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు మంద సుదాకర్,మాజీ సర్పంచు కోంకటి అరవింద్,మాజీ ఉప సర్పంచ్ మంగళపల్లి శ్రీనివాస్,రేణుకుంట్ల చందర్,పడిదల నరసింగరావు తదితరులు పార్టీలో చేరగా వీరికి ఎఐసీసీ పరిశీలకురాలు సుజాత పాల్,ఎమ్మెల్యే గండ్ర కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్,మండల అధ్యక్షుడు కుమార స్వామి,జిల్లా,మండల నాయకులు తక్కళ్ళపల్లి రాజు,ఎర్రబెల్లి పున్నం చందర్ రావు,పడిదల ప్రకాశ్ రావు,క్యాతరాజ్ రమేశ్,మహ్మద్ రఫీ,తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం కోసం రూ లక్ష విరాళం

చిట్యాల, మార్చి 26, ప్రభాతవార్త



మండలంలోని జూకల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠాపన ఏప్రిల్ 5న జరుగుతుందని ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షప్రధాన కార్యదర్శులు దొంతు రాంరెడ్డి, జంబుల తిరుపతి, సత్యంలు తెలిపారు. ఆలయ ప్రతిష్ఠాపన సందర్భంగా హనుమాన్ సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ సాయి రెడ్డి అన్నదానం కోసం రూ లక్ష విరాళం ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం ఆలయ కమిటీకి నగదును అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహేందర్,గ్రామస్తులు కురిమిళ్ళ కుమారస్వామి,సంతోష్, రాజిరెడ్డి, నరేందర్, సమ్మిరెడ్డి, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాతాల రాజు 6వ వర్ధంతి

భూపాలపల్లి, మార్చి26, ప్రభాతవార్త

మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు కామ్రేడ్ బాతాల రాజు 6వ వర్ధంతిని మంగళవారం పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో బాతాల రాజు పాత్ర సింగరేణిలో చాలా కీలకమని అన్నారు. సింగరేణి కార్మిక వర్గంను తెలంగాణ ఉద్యమంలో చైతన్య పరచి సారధ్యం వహించారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ కారుల స్వప్నం 10 ఏళ్ల కాలంలో నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ అమరవీరుల స్వప్నం నెరవేరాలంటే ప్రజాస్వామిక తెలంగాణ సాధన దిశగా ఏకమై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి జనార్దన్, నామల శ్రీనివాస్, పీక కిరణ్, పోతుల నరసయ్య, శ్రీదర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఆచార్య రామేశ్వరంకు అభినందనలు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 26 ప్రభాతవార్త :

కేయూ విశ్రాంత ఆచార్యులు ఆచార్య జి.రామేశ్వరంను వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అభినందించారు. ఆచార్య రామేశ్వరం ఈనెల 18-20తేదీల మధ్య న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ కన్వెన్షన్‌లో నిర్వహించిన 8వ ప్రపంచ క్యాన్సర్ కాంగ్రెస్-2024లో ఆచార్య రామేశ్వరం నేచర్ క్యూర్ మెడర్స్ ఇన్ ది మేనేజ్మెంట్ ఆఫ్ కాన్సర్-టూ సెంచరీస్ హిస్టోరికల్ ఎవిడెన్సెస్ ఆఫ్ ది వరల్డ్ అనే అంశం విస్తృత ఉపన్యాసం చేసిన సందర్భంగా చేశారు. ఆచార్య రామేశ్వరంను పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, విశ్రాంత ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి హుండి లెక్కింపు

కాళేశ్వరం, మార్చి 26, ప్రభాతవార్త



మహదే వపూర్ మండలం కాళేశ్వరం లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి హుండీల లెక్కింపు కార్యక్రమం కార్య నిర్వహణాధికారి ఎస్ మహేష్ పర్యవేక్షకులు టి సాయిబాబా పర్యవేక్షణలో హుండీలు ఉదయం నుండి లెక్కించగా 76 రోజులకు గాను 22,78,554 రుపాయల ఆదాయం వచ్చిందని ఈవో ఎస్ మహేష్ అన్నారు.

- 25 హుండీలు 100 మంది సభ్యులు

స్వామి వారి అనుబంధ దేవాలయములతో కలుపుకొని మొత్తం 25 హుండీలను కామారెడ్డి నుండి శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి 75 మంది సభ్యులు రాగినేడు నుండి శ్రీ ముక్తీశ్వర సేవ సమితి 13 మంది సభ్యులు మరియు దేవస్థాన సిబ్బంది కలిసి లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నగా వీరితోపాటు సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఎస్ ప్రసాద్ అర్చకులు ఉన్నారు.

## ఈనెల 30న కేయూ అకాడమిక్ సెనెట్

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 26 ప్రభాతవార్త :

కేయూ 39వ అకాడమిక్ సెనెట్ గతంలో ప్రకటించిన ఈనెల 28వ తేదీ ఉదయం 11గంటలకు కాకుండా ఈనెల 30వ తేదీ శనివారం ఉదయం 11గంటలకు విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఒకప్రకటనలో తెలిపారు. అకాడమిక్ సెనెట్ మెంబర్లు, డీన్‌లు, విశ్వవిద్యాలయ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, ఇతర అధికారులు గమనించాలని ఆయన ఆ సర్కులర్‌లో పేర్కొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన నాయకులు

ఆత్మకూరు మార్చి ప్రభాతవార్త



పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డిని మంగళవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రేవూరి రణధీర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ ఖాసీం, షరీఫ్,జైపాల్‌రెడ్డి కొమ్ముల శ్రవణ్ తదితరులు ఉన్నారు.

## మండల పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఎన్నిక

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో పురుషుల పొదుపు సంఘం 24వ మహాసభ సందర్భంగా సహా వికాస్ మేనేజర్ లక్ష్మణ్ డిఓ రాజేందర్, జ్యోతి ఉమా, స్వాతి, పాలకవర్గం ఆధ్వర్యంలో మహాసభ ఏర్పాటు చేసి అనంతరం ఎన్నికలు అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు వారు తెలిపారు. ఎల్కతుర్తి సమితి అధ్యక్షులుగా దేవకారి కిష్టయ్య, ఉపాధ్యక్షులుగా పెరుగు మధుకర్ రెడ్డిలు ఎన్నిక కాగా మార్గదర్శి పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులుగా బచ్చు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎర్రబెల్లి కాంతారావులు ఎన్నికైనట్లు సహా వికాస అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సంఘాలకు ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.. సంఘాల అభివృద్ధి కోసం పాలకవర్గంతో నడుచుకుంటూ అభివృద్ధి కోసం పాటుపడతామనీ ఈ సందర్భంగా వారు తెలిపారు.

# ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**మహబూబాబాద్,మార్చి26,ప్రభాతవార్త**

అనంతాద్రి శ్రీవేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. చివరి రోజు మహాపూర్ణాహుతి, చక్రతీర్థోత్సవం, మహా కుంభ ప్రోక్షణ, వసంత ఉత్సవం నిర్వహించారు. ఉదయం 9గంటలకు నిత్య హవనం, మహా సుదర్శన ఇష్టి, మహా పూర్ణాహుతి, వసంతోత్సవం, నివేదన వేదవిన్నపం నిర్వహించారు. సాయంత్రం 5గంటలకు శ్రీవిష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణం, దేవతోద్వాసనం, పుష్పయాగం, ద్వాదశారాధన, ధ్వజారోహణ, సప్తావరణం, నివేదన పవళింపు సేవ, ఋత్విక్ సన్మానం,



మహదాశీర్వచనం, ఉత్సవసమాప్తి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ట్రస్టి నూకల రాంచంద్రారెడ్డి నాయిని ప్రభాకర్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి చక్రధరాచార్యులు, శ్రావణ్‌కుమారాచార్యులు, విజయ్ కుమారాచార్యులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## భూమిని ఆక్రమించిన కేసులో జైలుశిక్ష, జరిమానా

**మరిపెడ,మార్చి26,ప్రభాతవార్త**



మున్సిపాలిటికి చెందిన ఒ వ్యక్తికి తొర్రూరు సూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత ఒక సంవత్సరం జైలుశిక్షతో పాటు రూ.500జరిమానా విదించినట్లు ఎస్సై తహెర్‌బాబా తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం 2014సంవత్సరంలో మరిపెడ బంగ్లాకు చెందిన బండి వేణు తండ్రి సత్యం సర్వే నెంబర్ 469లో 151 గజాల భూమిలో ఇంటి నిర్మాణం చేస్తుండగా నాసర్ల ఎలమంచమ్మ భర్త వెంకయ్య అను ఆమె అడ్డుకోగా బండి వేణు అదేసంవత్సరం మరిపెడ పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు ఇవ్వగా అప్పటి ఎస్సై ఆర్.వెంకటేశ్వర్లు కేసు నమోదు చేశారు. కేసు విచారణ అనంతరం కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా కోర్టులో సాక్ష్యాదారాలు ప్రవేశపెట్టి పబ్లిక్ ప్రాసక్యూటర్ డి.గణేష్ ఆనంద్ వాదించగా కేసు పూర్వాపరాలు పరిశీలించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత నాసర్ల ఎల మంచమ్మకు ఒక సంవత్సరం జైలుశిక్షతో పాటు రూ.500జరిమానా విదిస్తూ తీర్పుఇచ్చారన్నారు. కోర్టు కానిస్టేబుల్ రామ్ నారాయణను తొర్రూరు డిఎస్పి సురేష్, సిఐ హతిరాం, ఎస్సై తాహెర్‌బాబాలు అభినందించారు.

## సంకా బద్రినారాయణ కుటుంబాన్ని పరామర్శించిన నవీన్‌రావు

**మహబూబాబాద్,మార్చి26,ప్రభాతవార్త**



పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ తండ్రి సంకా సత్యనారాయణ ఇటీవల మృతి చెందగా మంగళవారం జిల్లా గ్రంథాలయ మాజి చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గుడుంబా తయారిపై చర్యలు చేపట్టాలి

**గార్ల, మార్చి26 ప్రభాతవార్త:**



గార్ల మండల పరిధిలోని బుద్దారం తండా గ్రామంలో గుడుంబా తయారిపై చర్యలు చేపట్టాలని డోర్నకల్ మండల కాంగ్రేస్ యువజన నాయకులు దాసరి నానియాదవ్ కోరారు. గుడుంబా తయారి నియంత్రించాలని పిర్యాదులో పెర్కోంటు మంగళవారం గార్ల స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఎన్. జీనత్‌కుమార్‌కు అందించారు. బుద్దారం తండాలో నాటుసారి తయారితో సమీపంలో ఉండే డోర్నకల్ మండల పలు పరిసర ప్రాంతాల ప్రజలు గుడుంబా సేవించి వచ్చి గొడవలు పడటమే కాక కుటుంబాలలో భార్యభర్తల మద్య గొడవల ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. బుద్దారం తండాలో గుడుంబా స్థావరాలపై చర్యలు తీసుకొని గుడుంబాకు బానిసై కుటుంబాలు పడుతున్న ఆర్థిక ఇబ్బందుల నుండి కాపాడాలని వినతి పత్రంలో పెర్కోంటు కోరారు.

## కార్మికరంగ హామీలను నెరవేర్చాలి

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మార్చి26,ప్రభాతవార్త**



గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామిలను వెంటనే నెరవేర్చి కార్మికుల సమస్యలను తీర్చాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. మంగళవారం సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి వందరోజులు పూర్తి అయిందని కార్మికవర్గం పట్ల రాష్ట్రప్రభుత్వం వైఖరిని బహిర్గతం చేయాలన్నారు. పెట్టుబడిదారులను ఆకర్షించే విధంగా రాయితీలు ఇస్తామని, పరిశ్రమలు ఎలాంటి ఆటంకాలు లేకుండా పెట్టుకోవచ్చని తెలిపారు గాని శ్రామికుల జీవన ప్రమాణాలకు రాష్ట్రప్రభుత్వం భరోసా ఇస్తుందని చెప్పకపోవడం సమంజసం కాదన్నారు. 73రంగాలకు జీవోలు జారిచేసి గెజిట్ ఇచ్చారని కాని 15సంవత్సరాల క్రితం బేసిక్‌లకు 1768విడిఏ పాయింట్లకు ఆయా షెడ్యుల్డ్ ఎంప్లాయిస్ జీఓలకు వర్తించే రేట్ల ప్రకారం కొత్త బేసిక్ నిర్ణయించి ప్రస్తుతం పొందే వేతనానికి కొత్త డిఏ పాయింట్లు కలిపారని దీనివల్ల పెరిగిన వేతనం శూన్యం అన్నారు. రాష్ట్రప్రభుత్వం కార్మిక సమస్యలపై కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో పి.రాజారావు, ఎస్.వి రమణ, కుంట ఉపేందర్, సమ్మెట రాజమౌళి, శ్రీనివాస్, నాగన్న, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తండాకు వెళ్లే దారి అన్యాక్రాంతం

**చెన్నారావుపేట, మార్చి 26, ప్రభాతవార్త**

రైతులు నిత్యం పంటపొలాల సాగుకోసం, తండాకు వెళ్లే దారి అన్యాక్రాంతం అవుతున్న సంఘటన మండలంలోని బాపునగర్ గ్రామ పరిధిలో నెలకొంది. స్థానికులు తెలిపిన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక బాపునగర్ గ్రామ శివారులో భగవాన్‌తండా ఉందన్నారు. ఈ ప్రాంతానికి నిత్యం సమీపంలోని అమీనాబాద్, బాపునగర్, భగవాన్‌తండావాసులు వెళ్లివస్తుంటారన్నారు. కాగా ఇట్టి రహదారి చెంతనే ఉన్నటువంటి ఓ వ్యక్తి అక్రమంగా కబ్జా చేస్తున్నాడన్నారు. ప్రతి యేటా మట్టిని తవ్వుతు రోడ్డును క్రమంగా ఆక్రమిస్తున్నాడన్నారు. శంకరంతండాకు చెందిన రాజు అనే వ్యక్తి ఇట్టి దారిని కబ్జా చేస్తున్నాడన్నారు. స్థానిక రైతులు రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో దారిని పరిశీలించేందుకు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ స్వామి అక్కడికి చేరుకున్నారన్నారు. కొంత మంది వ్యక్తులు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌ను సైతం దుర్భాషలాడి దురుసుగా ప్రవర్తించారన్నారు. కాగా ఆర్ఐ ఫిర్యాదుతో అక్కడికి చేరుకున్న పోలీసులు జేసీబీ వాహనాన్ని పోలీస్టేషన్‌కు తరళించి విచారణ జరుపుతున్నట్లు వారు తెలిపారు. కాగా రహదారిని ఆక్రమించుకోవడమే కాక దురుసుగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు ఊరుగొండ నారాయణ, సంపత్, రాజు, బద్రయ్య, కుమారస్వామిలు పేర్కొన్నారు.



## నేడు నాభిశీల, ద్వజస్థంభ ప్రతిష్టాపనకు హజరుకానున్న మంత్రి పొంగులేటి

**గార్ల, మార్చి26 ప్రభాతవార్త:**



మండల పరిధి గోపాలపురం గ్రామంలో బుధవారం నిర్వహించనున్న బొడ్రాయి(నాభిశీల) పున:ప్రతిష్టాపన, ఆలయాల ద్వజస్తంబ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణశాఖ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిధితితో పాటు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మాజిఎంపి, ప్రస్తుత కాంగ్రేస్‌పార్టి ఎంపి అభ్యర్థి పోరిక బలరాం నాయక్ హజరు కానున్నారని మండల కాంగ్రేస్ అద్యక్షులు ధనియాకుల రామారావు ఒక ప్రకటనలో పెర్కోన్నారు. శీతలపరమేశ్వరీ నాభిశీల ప్రతిష్ట, ముత్యాలమ్మ తల్లి, ఆంజనేయస్వామి ఆలయ, శ్రీలక్ష్మీ తిరుపతమ్మ తల్లి ఆలయాల జీవద్వజ స్తంబ ప్రతిష్టాపన కార్యక్రమాలలో భాగంగా గ్రామకమిటి ఆద్వర్యంలో గ్రామంలో యాగశాలలు నిర్మించి 25వ తేది సోమవారం నుండి వేదపండితులు రామశాస్త్రీ బృందంచే గ్రామప్రజలచే భకర్తి శ్రద్దలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, యాగశాలలో హోమాలు, ముందుగా విఘ్నేశ్వర పూజాకార్యక్రమాలు, గ్రామబలిహరణ, జలిధివాసం, నీటి అభిజషేకం, మహిళలచే సామూహిక కుంకుమార్చన, ధాన్యాదివాసం, పుష్పాదివాసం, శయ్యాదివాసం నిర్వహణ గ్రామంలో గొప్ప పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. బుధవారం ఉదయం అంగరంగ వైభవంగా నిర్వహించనున్న వివిధ ఆలయాల్లో జీవద్వజస్తంబ ప్రతిష్ట కార్యక్రమాలలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అపహరణకు గురైన వ్యవసాయ యంత్ర పనిముట్లు

### -పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

**నల్లబెల్లి, మార్చి 26, ప్రభాతవార్త**

ఓ రైతు వ్యవసాయ భూమిలో వ్యవసాయ యంత్ర పనిముట్లను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించిన సంఘటన మండలంలోని ముచ్చింపుల గ్రామ శివారులో చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన రైతు బట్టు సాంబయ్య తనకుండ బడినటువంటి వ్యవసాయ భూమిలో బిందు సేధ్యం కోసం ఏర్పాటు చేసుకున్న వ్యవసాయ యాంత్రిక పరికరాలలో వీటికి సంబంధించిన విద్యుత్ స్టాటరు విద్యుత్ వైరు అదేవిధంగా డ్రిప్ పైపులను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారు. ఈ నేపథ్యంలో రోజు వారి వ్యవసాయ పనిలో భాగంగా సోమవారం తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లిన రైతుకు ఈ అపహరణకు గురైన సంఘటన కనిపించడంతో లబోదికోమంటూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేవాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ బత్తుల రామారావు పేర్కొన్నారు. వ్యవసాయ యాంత్రిక వస్తువుల విలువ సుమారు 20 వేలు ఉంటుందని బాధితుడు పేర్కొన్నారు.



# గాలికుంటు వ్యాధి టీకాను సద్వినియోగం చేసుకోవాలి

తుంగతుర్తి, మార్చి 26 (ప్రభాతవార్త):
పశువులలో వచ్చే ప్రమాదకరమైనటు వంటి గాలికుంటు వ్యాధి టీకాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు వైద్యాధికారి కుమారస్వామి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి పశు వైద్యశాలను ఆకస్మికంగా గాలికుంటు వ్యాధి టీకాలను పరిశీలించారు. అనంతరం అన్‌లైన్‌లో టీకాల నమోదును పరిశీలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు నిండిన ప్రతి పశువుకు టీకాలను తప్పకుండా వేయించాలన్నారు. ఈ వ్యాధి గర్భం దాల్చిన పశువుల్లో వచ్చినట్లయితే కదుపులో దూడలు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. పాలిచ్చే పశువులకు ఈ వ్యాధి సోకినట్లయితే పూర్తిగా పాలు తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే ఈ టీకాను రైతులు సద్వినియోగం చేసుకుని తమ పశువులను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డా.రవిప్రసాద్, డాక్టర్ వెంకన్న, డాక్టర్ నవీన్, డాక్టర్ మమత, సిబ్బంది సుష్మ, మహేష్, బుచ్చిబాబు, రైతులు భిక్షం, కిరణ్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికల కోడ్‌లో తుంగతుర్తి సంత వేలంపాట

**-ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన తుంగతుర్తి కార్యదర్శి**

తుంగతుర్తి, మార్చి 26 (ప్రభాతవార్త):
దేశంలో అత్యుత్తమైన పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో ఎన్నికల కోడ్ పడగానే ప్రభుత్వానికి సంబంధించిన ఎటువంటి అభివృద్ధి పనులు, వేలంపాటలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరగని తరుణంలో ఏకంగా తుంగతుర్తి మండల కేంద్రంలోని సంతకు ఏకంగా రూ.7లక్షల83వేలకు వేలంపాట నిర్వహించిన కార్యదర్శి చేసిన ఘన నిర్వాకం అధికారులకు కూడా మైమరిపించింది. జరిగిన వేలం పాట దృశ్యాన్ని డీపీవో దృష్టికి తీసుకపోగా, ఎన్నికల కోడ్ ఉన్నందున తక్షణమే రద్దు చేయాలని తెలపడంతో ఎంపీడీవో ఆదేశాల మేరకు తక్షణమే వేలంపాట రద్దు చేశారు. ఏది ఏమైనా తుంగతుర్తి కార్యదర్శి అత్యుత్సాహం ప్రదర్శించడం గమనార్హం. జరిగిన సంఘటనపై జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ జరపాలని రాజకీయ పార్టీల నాయకులు కోరుతున్నారు.



# రమేష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వెంకటేశ్వర్లు

పెన్‌పహాడ్,26,మార్చి,(ప్రభాతవార్త):
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించిన కార్పోరేషన్ చైర్మన్ నియామకాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన పటేల్ రమేష్ రెడ్డిని ధర్మపురం గ్రామానికి చెందిన మాజీ కోఆప్షన్ సభ్యులు కోరాటి వెంకటేశ్వర్లు మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరికి చెందిన లక్ష్మి ఇండ్రస్ట్రియల్ వర్క్స్ ప్రొప్రైటర్ నకిరేకంటి కృష్ణ,పలువురు ఉన్నారు.

# ఘనంగా సాంబశివుడి వర్ధంతి

తిరుమలగిరి, మార్చి 26, (ప్రభాతవార్త):-



మావోయిస్టు నేత టీఆర్ఎస్ పొలిటి బోర్డు సభ్యులు సాంబశివుడి 13వ వర్ధంతిని సాంబశివుడు, రాములు అభిమాన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో మండకవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ సంఘం అధ్యక్షులు నారీ పరమేష్ మాట్లాడుతూ సాంబశివుడి జయంతి వర్ధంతిలను ప్రభుత్వ పరంగా నిర్వహించాలని, ఆయన విగ్రహాన్ని ట్యాంకు బండిపై ఏర్పాటు చేయాలని, సాంబశివుడి పేర్ల ఆడిటోరియం నిర్మించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ కందుకూరి సోమన్న, మాజీ వైస్ ఎంపీపీ సుంకరి జనార్దన్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంప్రభు, రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ బొమ్మగాని 13వ వర్ధంతి

తిరుమలగిరి, మార్చి 26, (ప్రభాతవార్త):-



తిరుమలగిరి చౌరస్తాలో సిపిఐ ఆధ్వర్యంలో కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 13వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి మట్లాడారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోదుడు, కల్లుగీత పరివారం జాతీయ అధ్యక్షుడిగా, రాష్ట్ర ప్రజా నాయకుడిగా కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం ప్రజలలో స్థిర స్థానం సంపాదించారని అన్నారు. గీత కార్మికులకు చెట్టు పన్ను రద్దు ప్రమాదవశాత్తు చెట్టు మీద నుండి పడితే వారికి నష్టపరిహారం, కల్లును శీతల పానీయంగా గుర్తించాలని వారికి ఇన్సూరెన్స్ కోసం, హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడని అన్నారు. భిక్షాటన చేసి హాస్టల్స్, స్కూల్ పెట్టి చదివించిన గొప్ప విద్యా దానం చేసిన నాయకుడు చాలామంది పేదవాలకు ఉచితంగా చదువు చెప్పి వారిని వివిధ ఉద్యోగాలలో పెద్ద స్థాయిలో నిలిపిన గొప్ప చరిత్ర గల వ్యక్తి అంతటి చరిత్ర గతల వ్యక్తి మూడు సార్లు, ఎంపీగా రెండుసార్లు ఎమ్మెల్యేగా ప్రజల్లో గెలిచి చట్టసభల్లో ప్రజా హక్కులు కోసం పోరాడి వారి సమస్యలను సాధించిన గొప్ప మహనీయుడు. సిపిఐ మండల కార్యదర్శి తిపిరాల శ్రీకాంత్, సామాజిక తెలంగాణ అధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్య, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ప్రభు పాల్గొన్నారు.

# గురజాలలో ఘనంగా హోమాలు మంటప పూజలు

శాలిగౌరారం (ప్రభాతవార్త):



శాలిగౌరారం మండలం గురజాల గ్రామంలో శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వనాదేశ్వర స్వామి పున:ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా 2వ రోజు మంగళవారం మండపం దేవత పూజలు, హోమాలు ఘనంగా నిర్వహించారు. విగ్రహాల కలశ స్థాపనలు, గురుప్రార్థనలు చేపట్టారు. బుధవారం ఉదయం విగ్రహ ప్రతిష్టలు, ధ్వజ స్థంభ ప్రతిష్ట కార్యక్రమాలతో పాటు చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో 3 వేల మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు కొడవకంటి సుబ్రహ్మణ్యశర్మ, కమిటీ సభ్యులు గుండా శ్రీనివాస్, మారం వేణుగోపాల్ రెడ్డి, పొన్నెబోయిన వెంకన్న, నక్క మల్లేష్, కోక యాదయ్య, గూని మల్లయ్య, కమ్మంపాటి వీరయ్య, యల్మకంటి యాదయ్య, ఆలకుంట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ

అడ్డగూడూరు (ప్రభాతవార్త):
క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీని మంగళవారం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.. క్షయ వ్యాధి లక్షణాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం రావడం, బరువు తగ్గడం ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉన్నవారు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ బారినపడిన రోగులు 6 నెలల వరకు వైద్యుల సలహా మేరకు క్రమం తప్పకుండా మందులను తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో శారద, సరోజనమ్మ, రమణారెడ్డి, రాజీవ్, ఏఎన్ఎంలు మరియా, విజయ, రామ, లలిత, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మభిక్షం ఆశయాలను సాధిద్దాం

మోత్కూర్ (ప్రభాతవార్త):



భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ సీనియర్ నాయకులు, గీతా పనివారల సంఘం జాతీయ అధ్యక్షులు, స్వాతంత్ర సమరయోధులు అయినటువంటి కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 13వ వర్ధంతిని మోత్కూర్ కెఆర్ భవన్‌లో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీట జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చేడె చంద్రయ్య, గీత పని వారల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య పాల్గొని ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మోత్కూర్ మండల కార్యదర్శి అనెపు వెంకట్, మోత్కూర్ పట్టణ కార్యదర్శి పుల్కరం మల్లేష్, ప్రజానాట్య మండలి మండల కార్యదర్శి గొలుసుల యాదగిరి, అన్నెపు కిష్టయ్య, మల్లెబోయిన బుచ్చయ్య, తాడూరు లక్ష్మీ నరసయ్య, ఎండి.అబ్బాస్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్‌ను కలిసిన మోత్కూరు కాంగ్రెస్ నాయకులు

మోత్కూర్ (ప్రభాతవార్త):
టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని మంగళవారం మోత్కూరు యూత్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, పుల్లపు సమ్మయ్య, పులి పలుపుల లెనిన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అవిశెట్టి కిరణ్‌కుమార్, సుంకిశాల అనిల్, యూత్ కాంగ్రెస్ ఆర్టీఐ మండల అధ్యక్షుడు అన్నెపు పవన్, రాంపాక పరశురాములు, పల్లపు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# డాక్టరేట్ పొందిన కల్వల మాధవి

మోత్కూర్ (ప్రభాతవార్త):



మోత్కూర్ మండలానికి చెందిన కల్వల మాధవి రాజనీతి శాస్త్రంలో కాకతీయ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు. కాకతీయ విశ్వవిద్యాలయ రాజనీతి శాస్త్ర రిటైర్డ్ ప్రొఫెసర్ బి.సంజీవరెడ్డి పర్యవేక్షణలో స్టేట్ డెవలప్మెంట్ అండ్ డిస్ప్లేస్మెంట్ ఏ స్టడీ ఆఫ్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు. మాధవి ప్రస్తుతం కాకతీయ ప్రభుత్వ కళాశాల హనుమకొండ నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. డాక్టరేట్ పొందిన మాధవిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాజిరెడ్డి, అధ్యాపకులు పలువురు అభినందించారు.

# క్షయవ్యాధి నివారణకు పూర్తి వైద్యం అందుబాటులో ఉంది

## మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత

*హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 26 ప్రభాతవార్త*

ప్రజలలో క్షయ వ్యాధిపై పూర్తి అవగాహనను పెంపొందించాలని మండల వైదా ్యధికారి డాక్టర్ పుష్పలత అన్నారు. ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలపరిధిలోని లింగగిరిలో క్షయవ్యాధి నిర్మూలన ర్యాలీ అనంతరం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ క్షయవ్యాధిని పూర్తిగా నివారించేందుకు ప్రభావవంతమైన చికిత్స అందుబాటులో ఉన్నట్లు తెలియజేశారు. క్షయవ్యాధిని కొందరు కళంకంగా భావిస్తున్నారని ఈ భ్రమను పోగొట్టాలన్నారు. మన చుట్టుపక్కల రెండు వారాలకు మించి దగ్గు, రాత్రివేళల్లో చెమటలు పట్టడం, బరువు తగ్గటం, ఆకలి మందగించడం, తెమడలో రక్తజీరలు వంటి లక్షణాలు కలిగినటువంటి వారు ఉంటే వారిని మీ దగ్గరలోని ఆరోగ్యకేంద్రాన్ని స ందర్శించి పరీక్షలు చేయించుకోవాలని సూచించాలన్నారు. ఒకవేళ వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఉచిత మందులు,



రోగులకు పోషకాహార నిమిత్తం నెలకు రూ.500లు వారి చికిత్సకాలంలో ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో పద్మ, హెచ్‌ఈవో గజగంటి ప్రభాకర్, ఎస్‌టిఎస్ మమత, ఇందిరాల రామకృష్ణ, యు.శ్రీనివాస్, ల్యాబ్ టెక్నిషియన్ రమేష్, ఆరోగ్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

*నాగారం, మార్చి 26, ప్రభాతవార్త:-*

రాష్ట్ర ప్రభుత్వం పశువుల్లో వచ్చే గాలు కుంటు వ్యాధి నివారణకు అందించే ఉచిత టీకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధికారి కుమారస్వామి అన్నారు. ఈ సందర్భంగా 350 పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాసంచాలకులు వెంకన్న తుంగతుర్తి సహాసంచాలకులు రవి ప్రసాద్ డాక్టర్ బత్తుల రవి, ఫణిగిరి ఎల్‌ఎస్‌ఎటి మురళి, అటెండర్ మధుసూదన్ మరియు గోపాలమిత్ర లింగమల్లు తదితరులు పాల్గొన్నారు

# గాయపడిన వ్యక్తికి పరామర్శ


*మఠంపల్లి మార్చి 26 ప్రభాతవార్త*



మండలంలోని గ్రామపంచాయితీలో పంప్ ఆపరేటర్‌గా పని చేస్తున్నటువంటి రాయిరాల చిన బాలశౌరికి అనారోగ్య కారణాలతో వెన్నెముకకు శస్త్ర చికిత్స చేయించుకోవడం జరిగింది. మంగళవారం సిఐటియు జిల్లా కమిటి సభ్యులు సయ్యద్‌రన్‌మియా, మఠంపల్లి మండల అధ్యక్షులు ఇంటి రవి, పలువురు గ్రామపంచాయితీసిబ్బంది ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. పండ్లు అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షింఆచారు. ఈ కార్యక్రమంలో మైసయ్య, దేవదానం, గురవారెడ్డి, రహీం, సంతోషం, సామ్రాజ ్యం, వినోద్, రాకేష్, ప్రభాకర్, చార్లెస్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పసుపు కుంకుమ ఊరేగింపు మహోత్సవం

*మఠంపల్లి మార్చి 26 ప్రభాతవార్త*



మండలంలోని బక్కమంతులగూడెంలో కొలువై ఉన్న శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ ్యస్వామి ఆలయంలో పసుపు కుంకుమ ఊరేగింపు మహోత్సవ కార్య క్రమం కన్నులపండువగా జరిగింది. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ నాగేశ్వరరావు దంపతులను పలువురు ఘనంగా సన్మానించారు. చింతారెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ కులమతాలకతీతంగా ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవడం హర్షించదగ్గవిషయమన్నారు. కోలాటం వేసే మహిళలకు చీరెలను బహుకరించారు. ఎంపిటిసి చింతారెడ్డి నాగిరెడ్డి, నర్సింహారావు, పూర్ణచందర్‌రావు, బోగాల వీరారెడ్డి, సీతారాంరెడ్డి, గునగంటి వీరస్వామి, నిమ్మల బొర్రయ్య, ముడెం ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి మార్చి 26 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధపోరాట యోధుడు ధర్మభిక్షం

## -కల్లుగీత పనివారల సంఘం

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 26 ప్రభాతవార్త*

తెలంగాణ సాయుధపోరాట యోధుడు, పేద, బడుగువర్గాల హక్కుల పోరాటయోధుడు కామ్రేడ్ ధర్మభిక్షం అని కల్లుగీత పనివారల సంఘం రాష్ట్ర నాయకులు పాలకూరి బాబు అన్నారు. కామ్రేడ్ ధర్మభిక్షం 13వ వర్ధంతిని హుజూర్‌నగర్ పట్టణంలో కల్లుగీత పనివారల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు పాలకూరి బాబు మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల పట్ల అవగాహన ఉన్న గొప్ప నాయకుడు ధర్మభిక్షం అన్నారు. కల్లుగీత పనివారల సమస్యల సాధనకు దేశవ్యాప్తంగా సంఘాలను స్థాపించి పోరాటాల ద్వారా వారి సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించడంలో ఆయన పాత్ర ఉందన్నారు. ఆయన ఆశయసాధన కోసం కల్లుగీత పనివారల సంఘం నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో దొంతగాని సత్యానా రాయణ, బెల్లంకొండ చిరంజీవి, సోమగాని క్రిష్ణ, చెన్నగాని సైదులు,



చెన్నగాని లింగయ్య, గుండు పాపులు, బాలెబోయిన సత్యనారాయణ, నర్సి ంగ్ కాశయ ్య,క్కడపు లింగయ్య, సత్యనారాయణ, శంకర్, నర్స య్య, నాగార్జున, ధనమూర్తి, పెద్దోడు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీఆంజనేయస్వామివారికి పంచామృత అభిషేకాలు

*హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 26 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మివేణుగోపాలస్వామి దేవాలయంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామి వా రి పంచామృత అభిషేకాలు మంగళవారం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ ఈవో ఎంపి.లక్ష్మణ్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి 108 తమలపాకు లచే ఆకుపూజ, గంధసింధూరం, పానకం, వడపప్పు, నారికేళం, పులిహోర, పూలదండలతో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామివారి పూజా కార్యక్రమానికి సహకరించిన కొత్త ప్రవీణ్‌కుమార్ గుప్త, నారపురాజు రంగనాయకమ్మ, గండెల వెంకటనారాయణ, అయ్యదేవర అరుణశ్రీ, కీత నర్సి ంహారావు, కం చిరాజు సాయి శ్యామ్‌లకు ప్రత్యేక ధన ్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముడుంబై హరీ ష్‌కుమారాచార్యులు, మనోహరాచార్యులు, అధిక సంఖ ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, జెర్సీల పంపిణీ

*నేరేడుచర్లటౌన్ మార్చి 26 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో బిసి గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, జూనియర్ ఖోఖో జెర్సీలను సోనిమ సక్రు సేవాసమితి ఎంఈవో మిరా ్యలగూడ వారు ఉచితంగా పంపిణీ చేశారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచిగా పరీక్షలు రాసి 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించి అటు తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు, పాఠశాలకు మంచిపేరు తీసుకు రావాలని కోరారు. ఈ కార ్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వెంకటప్పయ్య, ఉపాధ్యాయుల బృందం,



మరియు అడ్వకేట్ శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

# మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు మొదటి దశ పోలింగ్ ప్రక్రియ పూర్తి**

**సిబ్బంది ఆన్లైన్ ప్రక్రియలో ర్యాండమైజేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణలో పోలింగ్ విధులు కేటాయింపునకు సిబ్బంది మొదటి దశ ర్యాన్డమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లో భూపాలపల్లి నియోజకవర్గానికి సంబంధించి పోలింగ్ విధులు నిర్వహణకు సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వరంగల్ ఎస్సి నియోజకవర్గం, భూపాలపల్లి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని 275 పోలింగ్ కేంద్రాలు, మంథని అసెంబ్లీ నియోజకవర్గానికి 130 పోలింగ్ కేంద్రాలు, ములుగు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 5 పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది ర్యాండమైజేషన్ మొదటి దశ పూర్తి చేసినట్లు తెలిపారు.



భూపాలపల్లి రెవెన్యూ జిల్లా పరిధిలోని మొత్తం 410 పోలింగ్ కేంద్రాలకు ప్రిసైడింగ్, సహా యక ప్రిసైడింగ్ అధికారులు, ఓపిఓలు కేటా యింపునకు మొదటి విడత ర్యాండమైజేషన్ నిర్వ హించినట్లు తెలి పారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం 20 శాతం సిబ్బందిని అదనపు కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. జిల్లాలో మొత్తం 490 మంది ప్రిసైడింగ్ అధికారులు, 624 మంది సహాయక ప్రిసైడింగ్ అధికారులు, 1064 మంది ఓపిఓలు కేటాయింపును ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎన్.ఐ.సి. ఆన్లైన్ సాఫ్ట్వేర్ లో పారదర్శకంగా ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ శ్యామ్యూల్, మత్స్య శాఖ అధికారి అవినాష్, ఎన్నికల విభాగం డిటి అబ్బాస్, ఈడీఎం శ్రీకాంత్ పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

**ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి**

**-వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

*మహబూబాబాద్,మార్చి 26,ప్రభాతవార్త*

రాబోయే వేసవి దృష్టా త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైద్రాబాద్ నుండి వీడియోకాన్ఫరెన్స్ లో కలెక్టర్‌లకు మంగళవారం సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు పురపాలక సంఘాలు, 461గ్రామపంచాయతీల్లో త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యాచరణ చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని ఐకెపి ఆధ్వర్యంలో 49, పిఎసిఎస్ ఆధ్వర్యంలో 125, జిసిసి ఆధ్వర్యంలో 7, ఇతర 4 కలిపి మొత్తంగా 185కేంద్రాలను ఏర్పాటు చేయడం



జరుగుతుందన్నారు. అట్టి కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ప్యాడి క్లీనర్, టార్పలిన్స్, గన్నీస్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కస్టం మిల్లింగ్ రైస్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్స వ్‌టోప్పో, డేవిడ్, డిఎస్ఓ ప్రసాద్, డిసిఎస్ఓ కృష్ణవేణి, డిసిఓ, డిహెచ్ఓ జినుగు మరియన్న, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభిస్తాం

**-సీఎంఆర్ లక్ష్యాలను సాధిస్తాం**

**-తాగునీటి కొరత రాకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటాం**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

మండలానికి ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో హైదరాబాద్‌నుంచి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతికుమారి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, సీఎంఆర్ రైస్ లక్ష్యాలు, వేసవిలో తాగునీరు ప్రణాళిక వంటి అంశాలపై జిల్లా కలెక్టర్‌లు సంబంధిత శాఖల అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన సీఎంఆర్ లక్ష్యాలను సాధిస్తామన్నారు. జిల్లాలో రెండులక్షల మెట్రిక్ ధాన్యం అంచనాతో 200ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించామని,



ముందుగా మండలానికి ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ ధాన్యం రాకను పరిగణలోకి తీసుకుని అవసరాలకు తగినట్లుగా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, సెంటర్ నిర్వాహకులకు శిక్షణ ఇస్తామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సామాగ్రి కొరత లేదన్నారు. తాగునీటి కొరత రాకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించామని, బోర్లు, హ్యాండ్‌పంప్స్ మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్, డీఆర్‌డీవో మొగులప్ప, జిల్లా పౌరసరఫరాల అధికారి రోజారాణి, సివిల్‌సప్లయ్స్ జిల్లా మేనేజర్ ప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.సి నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

*మహబూబాబాద్,మార్చి 26,ప్రభాతవార్త*

జిల్లాలోని ఎస్.సి నిరుద్యోగ యువతియువకులకు గ్రూప్స్ లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఆర్.బాలరాజు మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో డబ్లూడబ్ల్యూడబ్ల్యూ.టిఎస్‌స్టడిసర్కిల్.కో.ఇన్ వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకో వాలన్నారు. ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 28వరకు డక్యుమెంట్ వెరిఫికేషన్ ఉంటుందని ఎంపికైన విద్యార్థులకు అడ్మిషన్ స్లిప్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు 9440120620 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## యాసంగి ధాన్యం కొనుగోలుకు 189 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



యాసంగి ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోలుకు జిల్లా వ్యాప్తంగా 189 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఐకేపి 8, సహకార శాఖ 164, డిసిఎమ్ఎస్ 13, జిసిసి 4 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ మొదటి వారం లోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలోని అన్ని మండలాల్లో ఏర్పాటు చేయాలన్నారు. ఎప్రిల్ మొదటి వారం నుండి జూన్ 30వ తేది వరకు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్నాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామన్నారు. కొనుగోలు చేసిన ధాన్నాన్ని తరలించేందుకు వాహనాలను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. అలాగే కొనుగోలు ధాన్యాన్ని కేటాయించిన మిల్లులకు తరలించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కావలసిన మౌలిక వసతులతో పాటు అన్నికేంద్రాల్లో ప్యాడి క్లీనింగ్ మిషన్, డిజిటల్ వేయింగ్ మిషన్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. గన్ని బ్యాగులను నిలువ చేసుకోవడానికి గదులను సిద్ధం చేయాలని తెలిపారు. గన్ని బ్యాగుల కొరత రాకుండా అధికారులు మందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులు ధాన్యం విక్రయాల్లో నాణ్యత పాటించాలని తాలు, మట్టి, రాళ్ల లేకుండా మేలైనా ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి మన జిల్లాలోకి ధాన్యం రాకుండా పటిష్ట నియంత్రణ చేసేందుకు అంతర రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటుతో పాటు నిరంతరం తనిఖీలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో సాగులో ఉన్న వరికి సంబంధించి సొంతానికి వినియోగించుకునేది, విత్తనాల కొరకు ఉంచేది,కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం ఎంత అనేది నివేదికలు అందచేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. క్రాప్ బుకింగ్ ప్రకారం కొనుగోలు ప్రక్రియ జరగాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సరఫరాల అధికారి నర్సింగరావు, పౌర సరఫరాల సంస్థ డి ఎం రాఘవేందర్, డిఆర్డీఓ నరేష్, వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, సహకార శాఖ సహాయ రిజిస్ట్రార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు మే 13న జరుగనున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్ రోజున తప్పకుండా ఓటు వేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. ములుగు రోడ్డు సమీపంలోని ఎల్‌బీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్ 2024ను మంగళవారం నిర్వహించారు. అదేవిధంగా స్వీప్ ఆధ్వర్యంలో నూతన ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నికలలో ఓటర్లు ఓటును వినియోగించుకునేలా జిల్లా వ్యాప్తంగా ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటరు చైతన్య కార్యక్రమాల ద్వారా ఎన్నికలలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 18 ఏళ్ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటు కోసం తప్పకుండా నమోదు చేసుకోవాలన్నారు. ఆన్లైన్లో ను సులువుగా ఓటరుగా నమోదు చేసుకోవచ్చున్నారు. ఎన్నికల్లో యువ ఓటర్లు తప్పకుండా ఓటు వేయాలని సూచించారు. ఓటర్లకు సమీపంలోనే పోటింగ్ కేంద్రాలనే ఏర్పాటు చేసి ఓటు హక్కును వినియోగించుకునేలా కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తుందన్నారు. మే 13వ తేదిన జరుగనున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్ రోజు ఓటర్లు తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. యువ ఓటర్లు 18 ఏళ్లు నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేయడంలో బాధ్యత తీసుకోవాలన్నారు. ఒక్కో యువ ఓటరు కనీసం పదిమందిని ఓటర్లుగా నమోదు చేయించేలా కృషి చేయాలన్నారు. పోలింగ్ జరిగే తేదిన తప్పకుండా ఓటు వేసే విధంగా ఓటర్లను యువ ఓటర్లు చైతన్యం తీసుకురావాలన్నారు. నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని సూచించారు. నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి అన్వేష్, చింతల అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎల్బీ కలాశాల ప్రిన్సిపాల్ డా.అరుణ, డీహెచ్ రవు, స్వీప్ నోడల్ అధికారి లక్ష్మీరమాకాంత్, కాకతీయయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫేసర్ ఈసం నారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

